నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం | జనవరి 19, 2024 | www.navatelangana.com

ప్రజల మన్ననలు పొందిన 'నవతెలంగాణ' : ఎస్ఐ



నవతెలంగాణ-నల్లబెల్లి

నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ ప్రజల మన్నన పొందిన పత్రికగా నవతెలంగాణకు గుర్తింపు ఉందని నల్లబెల్లి ఎస్సై ఎస్.నగేష్ అన్నారు. 'నవతెలంగాణ' నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎస్సై గురువారం పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిధిగా ఉంటూ అనుదినం కొత్త వరవడితో వార్త ల ను ప్రచురిస్తూ ప్రజల మన్నన పొందుతుంది అని అన్నారు. ఇకముందు కూడా వాస్తవాలను నిర్భయంగా ప్రచురిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల నవతెలంగాణ రిపోర్టర్ సామల వీరన్న, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఐక్యమత్యంతోనే సాధ్యం : అల్లం బాల్‌రెడ్డి



నవతెలంగాణ-గీసుకొండ

గ్రామ ప్రజల ఐక్యమత్యంతోనే అమల అభివృద్ధి చెందుతాయని ఆదర్శగ్రామం మరియా పురం సర్పంచ్ అల్లం బాల్‌రెడ్డి తిరుపతిలో జరిగిన జాతీయ హెల్త్ సదస్సులో ఆయన వివరించారు. రాష్ట్రస్థాయిలో రెండుగ్రామాలు మాత్రమే ఈ సదస్సుకు ఎంపిక కాగా అందులో గీసుకొండ మండలం మరియాపురం ఒకటి. ఈ జాతీయ పంచాయతీ హెల్త్ సదస్సులో కేంద్ర, రాష్ట్ర పంచాయతీ అధికారులు అల్లం బాల్‌రెడ్డిని సన్మానించి మెమెంటో ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ గ్రామం మరియాపురం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాలలో తడి పొడి చెత్త సేకరిస్తూ కంపోస్టు ఎరువు తయారుచేస్తున్నామని అన్నారు. వద్దులకు యువ క్లాసులు ఏర్పాటు చేశామని అన్నారు, గ్రామాల్లో జనహితం కోసం హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి వారి యొక్క ఆరోగ్యాన్ని కాపాడుతున్నామని అన్నారు.

163 జాతీయ రహదారి పనుల్లో అలసత్వం...





- **మేడారం జాతర సమీపిస్తున్నా పూర్తికాని కల్వర్టులు - ప్రారంభించని బ్రిడ్జి పనులు**

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

జాతీయ రహదారి 163 పనుల్లో అలసత్వం కనిపిస్తుంది. మేడారం జాతర ఫిబ్రవరి మాసం 21న ప్రారంభం కానుండగా, నేటికీ వరంగల్-ములుగు మధ్య పలు ప్రాంతాల్లో జాతీయ రహదారి పనులు పూర్తి కాకపోవడం గమనార్హం. రూ.208కోట్లు 2022లో మంజూరు చేశారు. ఒగ్లాపూర్, ఊరుగొండ, నీరుకుళ్ల, కటాక్షపూర్, జాకారం ప్రాంతాల్లో పనులు నత్తనడకనడుస్తున్నాయి. ఈ పనులు జాతర ప్రారంభమయ్యేలోపు పూర్తవుతాయా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. మంత్రులు కొండాసురేఖ, సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించి ఈనెలలోపు పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. జాకారం-గట్టమ్మ మధ్య పలు ఇరుకైన వంతెనెల నిర్మాణం నేటికీ ప్రారంభించలేదు. జాతరలోపు ఈ పనులను ప్రారంభించే ఉద్దేశం అధికారులకు లేదు. గురువారం 'నవతెలంగాణ' ఈపనులను పరిశీలించింది. పలు కల్వర్టులు సైతం అసంపూర్తి నిర్మాణాలతో వెక్కిరిస్తున్న పరిస్థితి కనిపించింది. మేడారం జాతర సమీపిస్తున్న నేపథ్యంలో 163వ జాతీయ రహదారిపనులు పూర్తికాకపోవడం ఆందోళనకరంగా పరిణమించింది. వరంగల్-ములుగు మధ్యలో జాతీయ రహదారిపై పలుప్రాంతాల్లో పనులు పూర్తికాలేదు. దా మెర మండలంలోని ఒగ్లాపూర్, ఊరుగొండల వద్ద, ఆత్మకూ రు మండలం నీరుకుళ్ల, పత్తిపాక క్రాస్‌రోడ్డు, కటాక్షపూర్, ములుగు మండలం పందికుంట క్రాస్ రోడ్డు, జాకారం, జా కారం-గట్టమ్మ మధ్యరహదారి పనులు నత్తనడకన నడుస్తున్నాయి. 163వ జాతీయ రహదారి బైపాస్ రోడ్డు (ఆరేపల్లి వద్ద) నుండి ములుగు వరకు రహదారిని 4 లేన్‌లకు విస్తరించి నిర్మించాల్సి వుంది. ఇందుకుగాను రూ.208 కోట్లు 2021లో మంజూరు చేశారు. 29కిలోమీటర్ల మేరకుఈ పనులు జరగాల్సివుంది. 2024 సెప్టెంబర్‌లో ఈ పనులు పూర్తి చేయాల్సి వుందని ఎన్‌హెచ్ ఇంజనీర్లు తెలిపారు. ఈ పనులను దక్కించుకున్న 'వృద్ధి' కనస్ట్రక్షన్స్ కంపెనీ మందకోడిగా పనులు చేస్తుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

పూర్తి కాని కల్వర్టుల నిర్మాణం

జాతీయ రహదారిపై పలు చోట్ల కల్వర్టుల అభివృద్ధి పనులు పూర్తి కాలేదు. చాలా చోట్ల అసంపూర్ణంగా పనులున్నాయి. జాకారం-గట్టమ్మ గుట్ట మధ్యన పలు కల్వర్టులు ఇటీవలే పనులు ప్రారంభించినట్టు కనిపించింది. మల్లంపల్లి-జాకారం మధ్య కల్వర్టుల నిర్మాణం నత్తనడకన నడుస్తున్నాయి. ఈ పనులు పూర్తికానిపక్షంలో రాకపోకలకు ప్రమాద కరంగా పరిణమించే అవకాశముంది.

జాకారం వద్ద మందకోడిగా పనులు..

జాతీయ రహదారిని 4 లేన్‌లుగా విస్తరించి చేయాల్సిన పనులు ములుగు మండలం జాకారం వద్ద మందకోడిగా సాగుతున్నాయి. ఈ ప్రాంతంలో రిజర్వ్ ఫారెస్ట్ వున్నందునా అధికారుల అనుమతి వుంటేనే పనులు చేయాల్సి వుంది. ఇప్పటివరకు అటవీశాఖాధికారులు అనుమతినివ్వకపో వడంతో కొంతప్రాంతంలో పనులునిలిచిపోయాయి. ఈ సమస్యను మంత్రులు పరిష్కరించాల్సి వుంది.

పెండింగ్‌లో ఇరుకైన వంతెనల నిర్మాణం

జాతీయ రహదారిలో ములుగు మండలం జాకారం వద్ద కొత్త బ్రిడ్జిని, డిబిఎం 40పై వున్న లోలెవల్ వంతెనను హైలెవల్ వంతెనగా మార్చడమే కాకుండా వైడెనింగ్ చేయాల్సి వుంది. ఈ వంతెన చాలా ఇరుకుగా వుండడం ఇబ్బందికరంగా పరిణమించింది. ఇప్పటి వరకు ఈ పనులను చేపట్టలేదు. దీంతో ఇక్కడికి వచ్చిన వాహనాల చోదకులు వేగాన్ని తగ్గించుకోని పక్షంలో ప్రమాదాలు సంభవించే అవకాశాలు లేకపోలేదు. చాలాకీ లక మైన ప్రాంతాలని తెలిసినా పనులను చే పట్ట డంలో గతప్రభుత్వం తీవ్రనిర్లక్ష్యం వహించింది.

కటాక్షపూర్ చెరువుపై హైలెవల్ వంతెన ..

ఆత్మకూరు మండలం కటాక్షపూర్ చెరువుపై లోకాజ్‌వే స్థానంలో హైలెవల్ బ్రిడ్జిని నిర్మించాల్సి వుంది. దశాబ్దాలుగా ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని పట్టించుకోకపోవడంతో ప్రతిసారిమేడారం జాతరసందర్భంలో ఇక్కడ వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రతి వర్షాకాలం వరదల్లో కటాక్షపూర్ చెరువులోకి వచ్చే వరదతో లోలెవల్ కాజ్‌వేపై వరద పొంగి పొర్లుతుండడంతో రాకపోకలు స్తంభించిపోతున్నాయి. అయినా ఇక్కడ హైలెవల్ వంతెనను నిర్మించాలన్న సోయిగత ప్రభుత్వానికి లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ తక్షణమే హైలెవల్ వంతెన నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఎస్సారెస్పీ కాలువలపై వంతనల నిర్మాణం..?

కాకతీయ కాలువకు సంబంధించి ఉప కాలువలు జాతీయ రహదారి గుండా వెళ్తున్నాయి. ఈ కాలువలపై ని ర్మించిన బ్రిడ్జిలు ఇరుకుగా వున్నాయి. డిబిఎం 31, ఒగ్లాపూర్, ఊరుగొండ వద్దవున్న మరో ఉపకాలువలపై గతంలో నిర్మించిన బ్రిడ్జిలు ఇరుకుగా వున్నాయి. ఈ బ్రిడ్జిల వెడల్పు పెంచాల్సిన అవసరముంది. ఇందుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభిస్తే వచ్చే జాతరకు జాతీయ రహదారిపై రాకపోకలకు ఎలాంటి అంతరాయం వుండకపోవడమే కాకుండా ప్రమాదాలకు అవకాశం వుండదు.

సుగంధ ద్రవ్యాల నాణ్యత పెంపుపై శిక్షణ



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ ఛాంబర్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కార్యాలయంలో గురువారం స్పైసెస్ బోర్డు వరంగల్ రీజియన్ ఆధ్వర్యంలో సుగంధద్రవ్యాల నాణ్యత పరిమాణాల పెంపుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై వ్యాపారులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్పైసెస్ బోర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ విజిష్ట మాట్లాడుతూ 2020-21 కన్నా 2021-22 లో సుగంధ ద్రవ్యాల ఎగుమతులు 19శాతం పెరిగాయని తెలిపారు. కానీ గత సంవత్సరం కురిసిన అకాల వర్షాల వలన మిర్చిలో వచ్చి పంట కలుషితమైందని, తడిసిన మిర్చిని కాంక్రీట్ పై ఎండపెట్టాలని, మిర్చి, పసుపు సూదుర దేశాలకు ఎగుమతి చేసి మంచి ధర పొందడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరంగా తెలిపారు. అనంతరం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో మిరప పంట ఉత్పత్తిలో రాష్ట్రంలోని వరంగల్, ఖమ్మం జిల్లాలో ఎక్కువగా సాగవుతుందని, పసుపు సాగుకు ఇక్కడ అనువైన భూములు ఉన్నాయని తెలిపారు. వరంగల్‌లో స్పైసెస్ బోర్డు ల్యాబ్ లేకపోవడం వల్ల రైతులు, వ్యాపారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనంతరం స్పైసెస్ బోర్డు అసిస్టెంట్ డైరెక్టర్ విజిష్ట, నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్‌లను చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మాడూరి వేద ప్రకాష్, కైలాస హరినాథ్, సూదాటి రాజేశ్వరరావు, గౌరీశెట్టి శ్రీనివాస్, రాయిశెట్టి సత్యనారాయణ, మిలాన్, గోపాల సత్యనారాయణ, రమేష్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లికి చెందిన జైజవాన్ జైకిసాన్ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కలిశారు. ఈసందర్భంగా ఫిబ్రవరి మొదటి వారంలో జై జవాన్ జై కిసాన్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో పైడిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో జరుగుతున్న 45వ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు వివిధ జిల్లాల నుండి విద్యార్థులు పెద్ద సంఖ్యలో వస్తున్నందున వారికి తగిన విధంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జన్ను కుమార్, ఇట్యాల శ్రీనివాస్ ప్రతినిధులు చిన్ని,సారంగపాణి,స్వామి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారుల సంఘం డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘంనూతన డైరీ-2024ని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య గురు వారం కలెక్టరేట్ ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్, తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం జిల్లా ప్రెసిడెంట్ సీహెచ్.యాకయ్య, జనరల్ సెక్రెటరీ రాం నర్సయ్య, ట్రెజరర్ కృష్ణారెడ్డి, వ్యవసాయ అధి కారులు హరిప్రసాద్ బాబు, శ్రీధర్, వీరభద్రం, తన్వి సాగరిక, శ్రీ ప్రియ, సఫియ, లలిత, ఎన్ఎఫ్ఎస్ఎం కన్సల్టెంట్ సారంగం తదితరులు పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో నడవాలి : సీఐ



నవతెలంగాణ-నల్లబెల్లి

తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించాలని, యువతను సన్మార్గంలో నడిచే విధంగా చూడాలని రూరల్ సిఐ పి కిషన్ అన్నారు. వరంగల్ సీపీ ఆదేశాల మేరకు మండలంలోని లెంకాలపల్లిలో బుధవారం రాత్రి జాగతి పోలీస్ కళాబందం ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి పిల్లల చదువు, రోడ్డు ప్రమాదాలు నివారణ, డయల్ 100, బాల్యవివాహాలు, సీసీ కెమెరాల ఉపయోగం, మూఢనమ్మకాలపై, సైబర్ నేరాలపై అవగాహన కల్పించి సైబర్ నేరాల టోల్ నెంబర్ 1930, మత్తుపదార్థాల నిషేధం గురించి పాటలు పాడుతూ నాటిక రూపంలో వివరించారు. అనంతరం రూరల్ సిఐ పుల్యాల కిషన్ మాట్లాడుతూ పిల్లల చదువు, జీవితంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, యువకులు మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎస్ నగేష్, కళాబందం ఇంచార్జీ నాగమణి, మిలియన్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, హోంగార్డు శ్రీనివాస్, నారాయణ, విక్రమాజు, చిరంజీవి, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

29 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మీదుగా వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 29 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని నెక్కొండ పోలీసులు గురువారం పట్టుకున్నారు. నెక్కొండ చల్లా గోదాముల సమీపంలో వాహనాల తనఖీ చేస్తుండగా కేసముద్రం వైపు నుంచి వస్తున్న అశోక్ లేలాండ్ గూడ్స్ క్యారియర్ వాహనంలో తనిఖీ చేయగా 29 క్వింటాళ్ల రేషన్ బియ్యంను గుర్తించినట్లు ఎస్సై షేక్ జానీబాషా తెలిపారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు గ్రామానికి చెందిన డ్రైవర్ మోతే సాయితరుణ్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా సిద్ధిపేట జిల్లాకు చెందిన బాలయ్య అనే వ్యక్తి ఆదేశానుసారంగా కేసముద్రం మండలం తాళ్లపూసపల్లికి నల్లా శ్రీధర్ వ్యక్తి వద్దనుంచి రేషన్ బియ్యంను తరలిస్తున్నట్లు డ్రైవర్ ఒప్పుకున్నాడన్నారు. తాళ్లపూసపల్లికి చెందిన నల్లా శ్రీధర్ వద్దనుంచి 29 క్వింటాళ్ల రేషన్ బియ్యంను కొనుగోలుచేసి సిద్ధిపేటకు తరలిస్తున్నట్లు గుర్తించామని ఎస్సై చెప్పారు. 29 క్వింటాళ్ల బియ్యం, వాహనంను స్వాధీనం చేసుకుని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మానవ హక్కుల క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గీసుకొండ

గీసుకొండ మండల ఎస్ఎస్ఓ రామకృష్ణ చేతుల మీదుగా మానవ హక్కుల కమిషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరన చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్టిఏ జిల్లా సమాచార హక్కు సంఘం కన్వీనర్ సభావాత్ నాగ రాజు, కో కన్వీనర్ బత్తుల అశోక్ రావులపల్లి వేణు లాద రాజేష్, బూర నాగరాజు,కగితాల సాయికుమార్, శ్రీరామ్ బొమ్మగాని దిలీప్, ల్యాధల్ల ప్రభాకర్,ఆడెపు సతీష్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణలను యువత సద్వినియోగం చేసుకోవాలి

- **జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య**



నవతెలంగాణ-వరంగల్

నాబార్డు ద్వారా అందించే జీవనోపాధుల అభివృద్ధి, నైపుణ్య శిక్షణకార్యక్రమాలను యువతసద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య పే ర్కొన్నారు. గురువారం రంగసాయిపేట ప్రాంతంలో నాబార్డ్ సౌజన్యంతో చేపట్టే జీవనోపాధుల అభివృద్ధి, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలపై నాబార్డ్, ఇత్తడి నగిసి కళాకారుల సహాయ నూతనప్రాజెక్ట్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వరంగల్ జిల్లా ప్రాచీన ఇత్తడి నగిసి క ళాకారులను ప్రోత్స హించడంలో నాబార్డు సంస్థ సహాయ సహకారాలు అందిస్తూ కళాకారులను వెన్నుతట్టి ప్రోత్సహించడం శుభపరి ణామమని చెప్పారు. వరంగల్‌జిల్లాలో మొదలైన ప్రా చీన ఇత్తడి నగిసి కళ ఎంతో ప్రాముఖ్యత సంతరించు కుందన్నారు. రూ.23.38 లక్షల వ్యయంతో రంగసా యిపేట ప్రాచీన ఇత్తడి నగిసి కళాకారులకు ప్రోత్స హిస్తూ సహాయం అందించే ప్రాజెక్టు రూపకల్పన చేయడం అభినందనీయమన్నారు. నాబార్డ్ సంస్థ ద్వారా రంగ సాయిపేట 60 మంది ఇత్తడి నగిసి కళాకారుల క్లస్టర్ ప్రోత్సా హం అందిస్తూ వారి అభివృద్ధినికాంక్షిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఉపయోగించు కోవాలన్నారు. కళాకారులకు టూల్స్ డిస్ట్రిబ్యూషన్, మిషనరీ ఐటమ్స్‌లతో ప్రోడక్ట్‌ను తయారు చేయడంతోపాటు నైపుణ్యాలను పెంపొందిం చుకొని మార్కెట్లో తయారు చేసే వస్తువులకు గిట్టు బాటు ధర వచ్చే విధంగా మెళకువలు పెంపొందించు కోవాలని, క్లస్టర్ అభివృద్ధికి పాటుపడాలన్నారు. అనంతరం ప్రాచీన ఇత్తడి నగిసి కళాకారుల తయారుచేసిన గృహోపకరణ, దేవాలయాల చిత్రాలను కలెక్టర్ పరిశీలించి, కళాకారులను అభినందించారు.

ఈ సమావేశంలో జిల్లా నాబార్డ్ సీజీఎం సుశీల చింతల, జిల్లా పరిశ్రమలశాఖ అధికారి నరసింహ మూర్తి, మారి సంస్థ వైస్ చైర్మన్ హేమనలిని, మారి సమస్త సొసైటీ అధ్యక్షులు మారపాక వెంకట్, రంగ సాయిపేట ఇత్తడి నగిసి కళాకారుల సొసైటీ ప్రెసిడెంట్ ప్రణయ్ కుమార్, ఏజీఎం ఎస్ఎం.చంద్రశేఖర్, హ్యాండీక్రాఫ్ట్ అధికారి ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందించండి

- **బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా**



నవతెలంగాణ-వరంగల్

టీయూఎఫ్ ఐడీసీ పథకం క్రింద అభివద్ధి పనులకు ప్రణాళికలు రూపొందించాలని జీడబ్ల్యూఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా ఇంజ నీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ అధికారులతో సమీక్షించి సమర్థంగా ప్రణాళికలు రూపొందించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్‌లో ముంపు నివారణ చర్యల్లో భాగంగా గతంలో సూచించిన అభివృద్ధి పనులే కాకుండా ఇందులో చేర్చాల్సిన పనులైన ఫ్లడ్ మేనేజ్‌మెంట్ (వరదల నివారణ) పైన కమీషనర్ తగు సూచనలు చేస్తూ భద్రకాళి నాలా, బండ్ నుండి వెళ్ళే నాలా, చిన్న వడ్డేపల్లి చెరువు నుండి,పెద్ద వడ్డే పల్లి నుండి వెళ్ళే నాలాలతో పాటు రిటైనింగ్ వాల్స్, బల్దియా పరిధిలోని 66 డివిజన్ లలో అవసరమై న ప్రాంతాల్లో కల్వర్టులు, అంతర్గత రహదారులు, స్టాం వాటర్ డ్రైన్ ల నిర్మాణాల గురించి ఇంజనీరింగ్ అధికారులతో విపులంగా చర్చించారు. ఈ సమావేశంలో ఎస్ఈలు కృష్ణారావు,ప్రవీణ్‌చంద్ర, సిటీ ప్లానర్ వెంకన్న, డీసీపీ ప్రకాష్ రెడ్డి, ఈఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 108 ఈఎంఆర్ఐ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-సుబేదారి

నేడు శుక్రవారం 108 ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఈఎంటి ఉద్యోగాల కొరకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి వరంగల్ మేనేజర్ శివకుమార్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ లను, ఒక జిరాక్స్‌సెట్‌తో హన్మకొండ కలెక్టరేట్ రూం నెం.జీ32లో శుక్రవారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 2.30 లోపు ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. అభ్యర్థులు బిఎస్సీ లైఫ్‌సైన్స్, బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం, బీఎస్సీ ఎంఎల్‌టీ పూర్తి చేసి 18 నుండి 30 ఏళ్లలోపు ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు 9154269788లో సంప్రదించాలని ఆయన కోరారు.

నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లింపు : కమీషనర్

నవతెలంగాణ-వరంగల్

నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే అభివద్ధి పనుల బిల్లుల చెల్లింపులు చేస్తామని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. బల్దియా పరిధి వరంగల్ ప్రాంతంలోని ఫోర్ట్‌రోడ్ విద్యానగర్‌కాలనీ బందావన్ పబ్లిక్ స్కూల్ వద్ద రంగ శాయిపేటలోని శ్రీసాయినగర్, నాగేంద్ర నగర్ ఫేజ్-2 ప్రాంతం, కరీమాబాద్ బండివారి వీధి, ఉర్సు వాటర్ ట్యాంక్ ప్రాంతాల్లో కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన సిసి రోడ్ల బిల్లుల చెల్లింపు కోసం కమీషనర్ గురువారం క్షేత్ర స్థాయి లో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ టెండర్ నిబంధనలకు లోబడి అభివద్ధి పనులను చేపట్టాలని, నాణ్యత ప్రమాణాల్లో నిబద్ధత లేకుంటే బిల్లులోకోత విధించడం జరుగుతుందన్నారు. కాలనీల్లో పర్య టించే క్రమంలో రంగశాయిపేట ప్రాంతంలో రోడ్డుపై గహ నిర్మాణ వ్యర్థాలను ఉంచిన యజమానికి జరిమాన విధించాలని, నాగేంద్రనగర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనానికి అనుమతి ఉందో లేదో పరిశీలించాలని, పొడి చెత్తను కాల్చడానికి వీలులేదని కమీషనర్ అధికారులను ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఈఈ శ్రీనివాస్, డీఈ రవికిరణ్, శానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య, ఏఈలు మోజామిల్, హబీబ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే టీఎస్‌యూటీఎఫ్ ధ్యేయం

- **టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తాటికాయల కుమార్**

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా టిఎస్ యుటిఎఫ్ పని చేస్తుందని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తాటికాయల కుమార్ అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మండల అధ్యక్షుడు పాక శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన యూటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా టిఎస్ యుటిఎఫ్ పని చేస్తుందన్నారు. పెండింగ్ బిల్లులను, మూడు విడతల కరువు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఉపాధ్యక్షుడు మేకిరి దామోదర్ మాట్లాడుతూ జిల్లాలో పర్వతగిరి మండల శాఖ బలంగా ఉన్నదని, ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ మంచి పనితీరు కనబరుస్తున్నదని కొనియాడారు. మండల అధ్యక్షుడు పాక శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని సీనియర్ కార్యకర్తలు, బాధ్యుల సహకారంతో మండల శాఖను విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నామన్నారు.

పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని కోరారు. అన్ని యాజమాన్యాల కింద ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పట్ల స్పష్టమైన అవగాహనతో ఉండి, వారి సమస్యల పట్ల పోరాడుతున్న సంఘంగా టిఎస్ యుటిఎఫ్ ముందు వరుసలో ఉందన్నారు. అనంతరం ముఖ్య అతిథుల సమక్షంలో మండల సంఘం నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు.



టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీ

మండల అధ్యక్షునిగా వరంగంటి సంపత్, ప్రధాన కార్యదర్శిగా గుండు కరుణాకర్, ఉపాధ్యక్షులుగా పరిమళ శివప్రసాద్, ఖతీజుల్ కుబ్రా, కోశాధికారిగా రమావత్ శ్రీనివాస్, కార్యదర్శులుగా బైరి తిరుపతి, పొడిచేటి ప్రసాద్, వి.అరవింద్‌కుమార్, జన్నారపు నిర్మల ఎన్నికయ్యారు. తమ పై నమ్మకం ఉంచి కమిటీలో స్థానం కల్పించినందుకు నూతన అధ్యక్షుడు వరంగంటి సంపత్ కత్జతలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు ప్రసన్నలక్ష్మి, కరుణ, దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఐలోని మల్లన్న ఆదాయం రూ.1,00,70,265లు



నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆదాయం అన్ని వనరుల ద్వారా రూ.1,00,70,265లు సమకూరినట్లు ఈవో అద్దంకి దయాకర్ తెలిపారు. గురువారం ఆలయ ఆవరణలో దేవాదాయ శాఖ వరంగల్ డివిజనల్ పరిశీలకులు జి.సంజీవరెడ్డి, ఐనవోలు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మరుపట్ల మల్లయ్యల సమక్షంలో హుండీ లెక్కించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ 2023 డిసెంబర్ 30 నుండి 2024 జనవరి 18 వరకు 18రోజులకుగాను హుండీ ద్వారా రూ.31,36,817లు, టికెట్ల ద్వారా రూ.69,33,448లు మొత్తం రూ.1,00,70,265లు ఆదాయం వచ్చినట్లు వివరించారు. గత ఏడాదికంటే రూ.16,21,369లు అదనంగా ఆదాయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సత్యనారాయణ, హెడ్‌కానిస్టేబుల్ రఘునరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర సేవ సమితి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిజాన్ని నిర్భయంగా ప్రచురించేది 'నవతెలంగాణ'



నవతెలంగాణ-పరకాల

ప్రభుత్వానికి ,ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిజాన్ని నిర్భయంగా వార్తలను ప్రచురించేది ఒక్క 'నవ తెలంగాణ' పత్రిక అని శారదస్కూల్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ మార్క సత్యనారాయణ గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని శారద గురుకుల పాఠశాలలో 'నవతెలంగాణ' నూతన సంవత్సర క్యాలెండర్ 2024 ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు వారధిగా అను దినం ప్రజలకు వార్త పాఠకులకు అన్ని రంగాలకు సంబంధించిన వార్తలను ఎప్పటికప్పుడు నిర్భయంతో కలానికి పదునైన పదాలతో సమాజ విశ్లేషత్మకమైన వార్తలను ప్రచురిస్తూ ఎంతో ఆదరణ పొందుతూ ఉన్న ఏకైక పత్రిక నవ తెలంగాణ పత్రిక అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మేకల రఘుపతి పోరాటాలు చిరస్మరణీయం

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వాసుదేవరెడ్డి



నవతెలంగాణ- హన్మకొండ

జిల్లాలోని ఇల్లు లేని నిరుపేదల కోసం అమరుడు మేకల రఘుపతి చేసిన సేవలు మరువలేనివని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి అన్నారు.గురువారం గ్రేటర్ వరంగల్ 31 వ డివిజన్ మహాత్మ జ్యోతిరావు పూలే నగర్ లోని కార్యాలయంలో హనుమకొండ సౌత్ మండల కమిటీ సభ్యులు మేకల రఘుపతి ప్రథమ వర్ధంతి కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి నోముల కిషోర్, కంచర్ల కుమారస్వాములు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు,హన్మకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్‌లు హాజరై మాట్లాడుతూ మేకల రఘుపతి హనుమకొండ సౌత్ మండల కమిటీ పార్టీ నిర్మాణంలో సాధారణ సభ్యుల నుండి అంచలంచెలుగా ఎదుగుతూ ప్రజా సంఘం కె వి పేస్ లో జిల్లా కమిటీ సభ్యునిగా పార్టీశాఖ కార్యదర్శిగా మండల కమిటీ సభ్యునిగా ఎదిగారని వరంగల్ నగరంలో హనుమకొండ ప్రాంతంలో ఇల్లు లేని నిరుపేదల కోసం జిల్లా ,రాష్ట్ర పార్టీలు ఇచ్చిన పిలుపులో భాగంగా మండల కమిటీ లో పనిచేస్తూ గుడిసెల పోరాటంలో చురుకుగా పాల్గొన్నారని కొనియాడారు. పార్టీ నిర్మాణాన్ని చక్కదిద్దేదాంట్లో పార్టీ పెరుగుదలలో తన కృషి మర్చిపోలేనిదని వారు అన్నారు.

అధికార పార్టీలు స్థానిక పార్టీల ప్రోద్బలంతో గుడిసె వాసుల సమస్యలు పరిష్కారం చేయలేని పరిస్థితులలో ఆందోళన పోరాటాల నిర్వహణలో గుడిసెవాసుల అభివద్ధిలో ఒక ప్రత్యేకమైన కషిని తన కొనసాగించారని అన్నారు. వారు చేసిన ఆందోళన పోరాటాల స్ఫూర్తితో వారు పార్టీలో నడిచిన క్రమశిక్షణతో పార్టీ సభ్యులందరూ ఆయన స్ఫూర్తితో ముందుకు నడిచారని ఇప్పుడు మనందరం వారి స్ఫూర్తితో మరింత అభివృద్ధి పొందేలా ముందుకు సాగాలని సూచించారు . సిపిఎం పార్టీ వారి కుటుంబానికి అండదండలుగా ఎప్పటికీ ఎల్లవేళలా నిలుస్తుందని హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ మండల కమిటీ సభ్యులు ఆలకుంట యాకయ్య, దూడపాక రాజేందర్, ఆలకుంట మల్లయ్య, ఎన్నాం వెంకటేశ్వర్లు, జడ రమేష్, తుపాకుల సుధాకర్, సప్పిడి మనోహర్,మాచర్ల సతీష్ శ్రీకాంత్, శ్వేత, రాజు సుమారుగా వందమంది పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

పురపాలక ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలి

- మున్సిపల్ కమిషనర్ శేషు



నవతెలంగాణ-పరకాల

పురపాలక ఆర్థిక అభివద్ధికి పట్టణ ప్రజలు సహకరించి తోడ్పాటు అందించాలని మున్సిపల్ కమిషనర్ శేషు అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశంసారం 2023 -24 ఆర్థిక సంవత్సరానికి గాను 100శాతం పన్నులు వసూలయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇంటి పన్ను, నల్ల పన్నులను ఎలా వసూలు చేయాలో సంబంధిత అధికారులకు దిశానిర్దేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

15 ఫైనాన్స్ నిధులను సక్రమంగా వినియోగించాలి

- ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి



నవతెలంగాణ-శాయంపేట


శాయంపేట మండలానికి మంజూరైన 15 ఫైనాన్స్ నిధులను సక్రమంగా వినియోగించాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఇంచార్జి ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన 15 ఫైనాన్స్ నిధులపై అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడారు. 15 ఫైనాన్స్ నిధులు రూ. 28,61,209లు కేటాయించబడినట్లు తెలిపారు. వీటిలో 30శాతం త్రాగునీటికి, 30శాతం శానిటేషన్ పనులకు, 10 శాతం కార్యాలయం మెయింటనెన్స్, మిగిలిన 30 శాతం ఇతర పనులకు వినియోగించుకోవచ్చని తెలిపారు. వారం రోజుల్లో ఈ నిధుల వినియోగం కోసం తీర్మాణం చేయించాలని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ రాంశెట్టి లతా లక్ష్మారెడ్డి, ఎంపిటిసిలు వావిలాల వేణుగోపాల ప్రసాద్, గజ్జి ఐలయ్య, మేకల శ్రీనివాస్, ధైనంపల్లి జమున సుమన్, గొట్టిముక్కల స్వాతి విష్ణు, ఏఓ గంగాజమున, ఏపీవో కీర్తి అనిత, ఎన్పీడీసీఎల్ ఏఈ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ లోక్ అదాలత్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

విద్యుత్ వినియోగదారులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు కమలాపూర్ మండల కేంద్రంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో ఈనెల 19వ తేదీన విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పాటు చేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ లక్ష్మణ్‌నాయక్ తెలిపారు. ఎన్పీడీసీఎల్ ఛైర్మన్ తిరుమల్‌రావు ఆదేశాల మేరకు ఏర్పాటు చేస్తున్న లోకల్ కోర్టులో విద్యుత్తు పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు మార్చడం, వోల్టేజ్ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపులోడు క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, తదితర సమస్యల పరిష్కారానికి విద్యుత్ వినియోగదారులు రాతపూర్వకంగా ఫిర్యాదులు అందించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని తిరుమలరావు కోరారు.

వరి, మొక్క జొన్నలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



నవతెలంగాణ-పర్వతగిరి

వరి, మొక్క జొన్న పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి డి.ఉషాదయాళ్ అన్నారు. క్షేత్ర సందర్శనలో భాగంగా గురువారం మండలంలోని చింత నెక్కొండ, రావూరు గ్రామాలు, పర్వతగిరి గ్రామాల్లో వరి, మొక్కజొన్న క్షేత్రాలను .జేడీఏ సందర్శించి రైతులకు అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎస్ఎం కన్సల్టెంట్ పి.సారంగం, సిహెచ్. కష్ణారెడ్డి, మండల వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థలకు బాలవికాస సేవలు ఆదర్శం

- రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క



నవతెలంగాణ-కాజీపేట

బాలవికాస వినూత్న ఒరవడితో నిర్మితమైన అనేక పథకాలు ప్రభుత్వాలకు, పలు శిక్షణ కార్యక్రమాల ద్వారా సమర్ధ నాయకులుగా తీర్చిదిద్దిన బాలవికాస మూఢనమ్మకాలను పారద్రోలడంలో ముందున్న బాల వికాస ఎన్నో స్వచ్ఛంద సంస్థలకు బాలవికాస ఆదర్శమని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖా మాత్యులు ధనసరి ఆనసూయ సీతక్క అన్నారు, కాజీపేట ఫాతిమా నగర్‌లోని బాలవికాస పిడిటిసి (ట్రైనింగ్ సెంటర్‌లో 'నీటి శుద్దీకరణ పథకాల సుస్థిరతలో గ్రామపంచాయతీలు, కమిటీలపాత్ర' అనేఅంశం పేరిట 1500 వాటర్ ప్లాంట్ కమిటీ సభ్యులతో శుద్ధిత త్రాగునీటి పథక కమిటీల మహాసభ గురువారం ఘనంగా నిర్వహించారు. 3000 మందితో భారీఎత్తున ఏర్పాటు చేసిన మహాసభకు తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల నుండే గాక పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, చత్తీస్ఘడ్ రాష్ట్రల నుండి వాటర్ ప్లాంట్ల అధ్యక్షులు, కమిటీ మెంబర్లు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ వినూత్న కార్యక్రమం చేపట్టినా అది బాల వికాస నుండి మాత్రమే మొదలవుతుందన్నారు. మహిళా పథకమైనా, చెరువు పూడికతీత కార్యక్రమమైనా, అనాథ పిల్లలు, శుద్ధిత ప్లాంట్లు మరుగుదొడ్ల నిర్మాణ కార్యక్రమాలు అనేకం ఉన్నాయన్నారు, బాలవికాస వినూత్న ఒరవడితో ప్రజల భాగస్వామ్యంతో, పరిస్థితులకు అణుకులంగా, స్థానిక వనరులను వినియోగించుకొని పథకాలను రూపొందించి చేసి ఎన్నో సమస్యలను పరిష్కరిస్తూ, ఎంతో మందికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. వివిధ శిక్షణల ద్వారా సామాన్య ప్రజలను ఉత్తేజపరచి గొప్ప నాయకులుగా తయారు చేసే సంస్థ బాల వికాస అన్నారు. వితంతు విముక్తి ఉద్యమం ద్వారా మూఢ నమ్మకాలను పారద్రోలడంలో బాల వికాస చేస్తున్న కషి అభినందనీయమని తెలిపారు. గత 15 ఏళ్లుగాఎన్నో బాలవికాస కార్యక్రమాల్లో పాల్గొనటం జరిగిందన్నారు.

గ్రామాల్లోని పేద ప్రజలకు ఉపయోగకరంగా స్వచ్ఛందంగా నడిపించే గ్రామీణ వాటర్ ప్లాంట్లకు ఉచిత కరెంటు అందిస్తే, ప్లాంట్ల నిర్వహణకు కరెంట్ చార్జీల సమస్య తీరుతుందని కమిటీ సభ్యులు సీతక్క దష్టికి తీసుకువచ్చారు. వారు సానుకూలంగా స్పందించి మంచి నీరు అనేది గ్రామ పంచాయతీశాఖకి సంబంధించిందని, తప్పకుండా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి తగు పరిష్కారం చూపుతానన్నారు. భవిష్యత్తులో వినూత్నమైన ఆలోచనలతో మరిన్ని పథకాలకి రూప కల్పన చేయాలని, ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా బాల వికాససంస్థ వ్యవస్థాపకురాలు బాలథెరిసా మాట్లాడుతూ బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో గత 47 ఏళ్లుగా చేస్తున్న పలు సేవా కార్యక్రమాలకు ఎంతో మంది దాతలు సహకరించారని, వేదిక ద్వారా వారందరికి ధన్యవాదాలు తెలుపుతూ రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు. నీటిశుద్ధికరణ పథకాల ద్వారా ఎన్నో లక్షల మందికి మంచినీటిని అందిస్తున్న ప్లాంటు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బాల వికాస సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరిరెడ్డి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజి చీఫ్ ఇంజనీర్ డాక్టర్ శ్రీధర్, తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణీయ ఇందన వనరుల అభివద్ధి సంస్థ (రెడ్కో) వరంగల్ మేనేజర్ మహేందర్, రెడ్డి, బాలవికాస ఫెడరేషన్ డైరెక్టర్ కెడం లింగమూర్తి, ప్రతినిధులు సోఫార్ కెనడా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శోభ, బాల వికాస అధ్యక్షులు నోముల ఇంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు బాసని మర్రెడ్డి, జనవికాస అధ్యక్షులు లూర్దు మర్రెడ్డి, రైతు వికాస అధ్యక్షులు కూసం రాజమౌళి, పిడిటిసి డైరెక్టర్ సునితా రెడ్డి, సీనియర్ మేనేజర్లు ప్రతాప్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, లత, మంజుల, ఫ్రాన్సిస్ రెడ్డి,తిరుపతి, శోభ, శివరాం, మొగిలి విజేందర్, మోసిస్ జాన్ పాల్, బాల్ రెడ్డి బాల వికాస ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

యువతకు సాంకేతిక అభివృద్ధి అందించడమే లక్ష్యం

- మూడు రోజులపాటు జరగనున్న వేడుకలు
- 40 రకాల టెక్నికల్ ఈవెంటు
- నిట్ వరంగల్ డైరెక్టర్ బిధ్యాధర్ సుబుధి



నవతెలంగాణ-కాజీపేట

యువతకు సాంకేతిక అభివృద్ధిని అందించడంలో టెక్నోజియన్ వేడుక ముందంజలో ఉంటుందని, ఇంజనీరింగ్ విద్యార్థుల వినూత్న ఆలోచనలను సేకరించడానికి సామర్థ్యాలను వెలికితీయడానికి వేడుక గొప్ప అవకాశాన్ని కల్పిస్తుందని జాతీయ సాంకేతిక విద్యాలయం డైరెక్టర్ బిధ్యాధర్ సుబుధి అన్నారు. వరంగల్ నిట్‌లో ప్రతిసంవత్సరం నిర్వహించే టెక్నోజియన్ వేడుకలను 2024 సంవత్సరాలకు సంబంధించి జనవరి 19 నుండి 21వరకు మూడురోజుల పాటు నిర్వహిస్తుండగా గురువారం నిట్ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎన్ఐటీ డైరెక్టర్ మాట్లాడుతూ 2006 నుండి ప్రతిసంవత్సరం టెక్నోజియన్ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు, యువతకు సాంకేతిక అభివృద్ధిని అందించడంలో కార్యక్రమం ముందంజలో ఉందని, వేడుకలకు వివిధ ప్రాంతాల నుండి ఇంజనీరింగ్ విద్యార్థుల నూతన ఆవిష్కరణలను ప్రదర్శిస్తారని, వారిలో సామర్థ్యాలను ప్రతిభను ప్రదర్శించడానికి కార్యక్రమం ఒక వేదిక అన్నారు. ఈ సంవత్సరం వేడుకకు ఇజ్ఞస్‌గా నామకరణం చేయడం జరిగిందన్నారు. ఇజ్ఞస్ అంటే తెలివిగల ఇన్నోవేషన్ అర్థమని, అన్వేషణ సజనాత్మకత సాంకేతిక పరివర్తన స్ఫూర్తిని కలిగించే భావనఅని అర్థం అన్నారు. కార్యక్రమానికి సంవత్సరం ముఖ్యఅతిథిగా ఉన్నత విద్యరక్షణ ఏరోస్పేస్‌క న్సల్టెంట్‌గా పని చేస్తున్న ప్రొఫెసర్ శ్రీనివాసన్ సుం దరరాజన్, రెడ్‌బస్ సీఈవో ప్రకాష్‌సంగం, ఇస్రో సైంటిస్ట్ డాక్టర్ సురేష్‌కుమార్, ఇన్ఫ్లుఎన్సర్ వంశీకు రపాటిలాంటి ప్రముఖవక్తలు హాజరై విద్యార్థులు నూతన ఆవిష్కరణలు తయారు చేయడానికి అమూల్యమైన సందేశాన్ని అందిస్తారని, వేడుకలలో జహాజ్, ఆర్సి బగ్గీ, హైూవర్ మానియా, వర్చువల్ రియాల్టీ, డీబగ్గింగ్ మానియా, స్పాట్‌లైట్ ఈవెంట్‌లు నిర్వహించబడతాయన్నారు.

రెండురోజుల్లో పలురకాల వర్క్ షాపులతోపాటు సాంకేతిక కార్యక్రమాలు క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, దాదాపు 40 రకాల టెక్నికల్ ఈవెంట్ ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలి



నవతెలంగాణ-ఆత్మకూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామాల్లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గ్రామ సభల్లో ప్రణాళికలు తయారు చేయాలని ఎంపిపి మార్క సుమలత కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామఅభివృద్ధి ప్రణాళిక తయారీ పై జరిగిన సమావేశంలో ఎంపిపి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామంలో అన్ని రకాల సమస్యల ను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో బడ్జెట్ లో చేర్చాలని ఎంపిపి సూచించారు. ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 19,20 తేదీల్లో జిపిడిపి పై గ్రామ సభలు జరుగుతాయన్నారు. ఈ సభల్లో విద్యుత్, వైద్యం,విద్య మహిళా సంక్షేమం, ఉద్యాన శాఖ,ఎన్ ఆర్ ఇ జి ఎస్, తదితర 9 శాఖల కు చెందిన గ్రామ స్థాయి ఉద్యోగులు పాల్గొనాలని కోరారు. ఎంపివో చేతన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే ఈ సభల్లో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిదులు, యువత హాజరై గ్రామ అభివద్ధి లో పాలు పంచుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి సుధాకర్ రెడ్డి, సర్పంచులు మనోహర్, రవి కుమార్, పీహెచ్ సి డాక్టర్ స్పందన ,ఐసిడిఎస్ సూపర్ వైజర్ పద్మావతి, ఎపిఓ రాజిరెడ్డి, విద్యుత్ ఏఇ , పిఆర్ ఎఇ లత, ఎంఇఓ, పంచాయితీ సెక్రటరీ లు పాల్గొన్నారు.

కొత్తకొండ జాతరలో అగ్నిగుండాలు



నవతెలంగాణ-భీమదేవరపల్లి

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కొత్తకొండ వీరభద్ర స్వామి జాతరలో బుధవారం తెల్లవారుజామున అగ్నిగుండాలు నిర్వహించారు. వీరభద్రస్వామి సన్నిధిలో సందర్శకులు పూజలు చేసిన అనంతరం అగ్నిగుండాలపై నడిచారు. సాయంత్రం వీరభద్ర స్వామి ఊరేగింపు జరిగింది. ఈవో కిషన్ రావు ఆధ్వర్యంలో సందర్శకులకు ఇబ్బందులు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.

ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్ఐలు సాయిబాబు రాజ్ కుమార్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

మైనారిటీగురుకుల పాఠశాల, కళాశాలలో 2024-25 సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హనుమకొండ జిల్లా మైనారిటీల సంక్షేమశాఖ అధికారి మేనశ్రీను తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాలో గల 4 మైనార్టీల గురుకుల ఇంగ్లీష్ మీడియం పాఠశాల, కళాశాలలలో 2024-25 విద్యా సంవత్సరానికి 5 నుండి 8 వ తరగతులు,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందుటకు అర్హతగల విద్యార్థినీ విద్యార్థులు వెబ్ సైట్ http://tmreis.telangana.gov.in లో ఈ నెల18 నుంచి ఫిబ్రవరి 6 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపిక కోసం 5వ తరగతి: మైనారిటీలకు - ఫస్ట్ కమ్ ఫస్ట్ బేసిస్, నాన్-మైనారిటీల కోసం లక్కీ డిప్ ప్రమాణాలు ద్వారా ఎంపిక ఉంటుందన్నారు. 6,7,8 తరగతుల ద్వారా (మైనారిటీల బ్యాక్‌లాగ్ ఖాళీలు)ఫస్ట్ కమ్ ఫస్ట్ బేసిస్ ప్రాతిపదికన ఉంటుంది ఇంటర్మీడియట్ జనరల్, వొకేషనల్ కోసం 10 తరగతి 2024లో జీపిఏ మెరిట్ ఆధారంగా ఉంటుంది. మైనారిటీలకు 75 శాతం, నాన్ మైనార్టీలకు 25 శాతం సీట్లు కేటాయించ బడ్డాయన్నారు.

మైనార్టీ గురులాల్లో చేరేందుకు విద్యార్థులు పూర్వపు వరంగల్ జిల్లా వాస్తవ్యులయి ఉండితల్లి తండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతంలో రూ:2 లక్షలు, గ్రామీణ ప్రాంతంలో రూ: 1.50 లక్షలలోపు ఉండాలన్నారు. పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డ్,. జనన ధవీకరణ పత్రం లేదా స్టడీ సర్టిఫికేట్, కుటుంబ ఆదాయ, కులం, నివాస ధవీకరణ పత్రాలు, సెల్ నంబర్‌తో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

మరిన్ని వివరాలకు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, హనుమకొండ జిల్లా ఫోన్ నెం. 80749 94073 / 9704110021, దగ్గరలోని మైనారిటీల గురుకుల పాఠశాల/కలాశాల ప్రిన్సిపాల్ ను గాని సంప్రదించాలన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు



నవతెలంగాణ-హన్మకొండ

గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ మహాత్మ జ్యోతిరావు పూలే నగర్ కాలనీలోని మేకల రఘుపతి భవన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ విజేతలకు బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవ రెడ్డి మాట్లాడారు. సంక్రాంతి పండుగ అనగానే ప్రతిగ్రామంలోని వ్యవసాయ కూలీ వ్యవసాయం చేసే ప్రతి రైతు తను పండించిన ధాన్యాన్ని నవధాన్యాలను తన ఇంట్లో ఉన్న గుమ్మిటలోకి తీసుకొచ్చి సిరుల సంపద వచ్చిందని ఆనందపడే మహోత్సవము సంక్రాంతి పండుగ అని కానీ ఇప్పుడున్న పరిస్థితులలో ప్రతి ఒక్క పేదవాడి బ్రతుకు ఎలాంటి సంతోషాలు లేకుండా కనీసం రోజువారి కూలి పని దొరకలేని పరిస్థితుల్లో ప్రజలుజీవిస్తున్నారని అన్నారు. ఏదేమైనా అందరూ ఉన్నంతలో పండుగ సంతోషంగా జరుపుకోవాలని వారు కోరారు. అనంతరం ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఆలకుంట యాకయ్య,కంచర్ల కుమారస్వామి ,దూడపాక రాజేందర్, నోముల కిషోర్, బొల్లారం సంపత్, అలకుంట మల్లయ్య, శ్రీకాంత్ రమేష్ రాజు, సుధాకర్ ,పల్లపు చామంతి, పగిడి రాణి, శ్వేత, స్రవంతి,మామునూరు శ్రీవాణి, మేకల రమ్య తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఐనవోలు

ఐనవోలు మండల విద్యా వనరుల కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌లను ఎంఈవో వెంకటేశ్వర్‌రావు, జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్, సిహెచ్ లింగారావు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ రవీందర్ బి బ్రహ్మచారి, మండల బాధ్యులు విజయ భాస్కర్ రెడ్డి, బిఎస్ చార్యులు,రాము, పద్మలత, సురేఖ, స్వాతి, సుమలత, రాజకుమార్ భావన్, రేవతిలు ఆవిష్కరించారు. అనంతరం ఐనవోలు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎ.వెంకటేశ్వర్లు కి డైరీ, అధ్యాపక దర్శిని అందించారు.

మన సంస్కృతిని ప్రపంచ దేశాలకు విస్తరింపజేయాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

మన సంస్కృతిని ప్రపంచ దేశాలకు విస్తరింప చేయాలని జిల్లా లీడర్ షిప్ సమన్వయకర్త లయన్ డాక్టర్ దివిఅజిత్ అన్నారు. మండల కేంద్రంలోని పాత మార్కెట్ వీధి శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్ పర్తి ఆధ్వర్యంలో లయన్ ఎలుకరాజు శ్రీకాంత్ అధ్యక్షతన ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరైమాట్లాడుతూమనపండుగలు, సాంప్రదాయం పిల్లలకు తెలియాలి అంటే ఇలాంటి కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామన్నారు. రంగవల్లి ముగ్గుల పోటీలలో పి.హైమవతి మొదటి బహుమతి, ఎన్.రవళి రెండోవ బహుమతి, టి.దీపికా మూడవ బహుమతి సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పాపిశెట్టి కిరణ్ కుమార్, లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్‌పర్తి కార్యదర్శి ఇనుముల కపాకర్, తోట సంపత్, ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఓయూ విద్యార్థి నేతకు ఆరూరి పరామర్శ



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ హసన్ పర్తికి చెందిన ఓయూ విద్యార్థినేత పెదమ్మ రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తన నివాసంలో విశ్రాంతి తీసుకుం టుండగా విషయం తెలిసిన బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ గురువారం వారిని పరామర్శించారు.

ఈ పరామర్శలో డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ఆత్మ చైర్మెన్ చంద్ర మోహన్, పీఏసీఎస్ హసన్‌పర్తి వైస్ చైర్మన్ పాడి మల్లారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు వీసం సురేందర్ రెడ్డి, రాజేశ్వరరావు, డివిజన్ నాయకులు నాయకులు రాజు, కుమారస్వామి, శ్రీను, రాజేందర్, యుగెందర్, శ్రీకాంత్, కార్యకర్తలు, తదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జనగామ
శుక్రవారం | జనవరి 19, 2024 | www.navatelangana.com

ముందస్తు ప్రణాళిక సమావేశం

నవతెలంగాణ-లింగాలఘనపురం



స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 2024-25కు సంబంధించిన మండల పరిషత్ డెవలప్‌మెంట్ కార్యక్రమంపై ముందస్తు ప్రణాళికలో భాగంగా గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కిరణ్ కుమార్, ఎంపీడీఓ సురేందర్ నాయక్, ఎంపీటీసీలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలకు స్పోర్ట్స్ మెటీరియల్ వితరణ

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలో కునూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి మూల గుండ్ల అజయ్ రెడ్డి గురువారం రూ.10వేల విలువగల స్పోర్ట్స్ మెటీరియల్‌ను పాఠశాలకు అందజేశారు. బాల్ బాడ్మింటన్, వాలీబాల్ ఆటలకు సంబంధించిన పది బ్యాట్లు, వాలీబాల్ నెట్టులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు దాత రాజిరెడ్డి ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా అజయ్ రెడ్డి కి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.



ఫిబ్రవరి 19లోపు దరఖాస్తుల స్వీకరణ

- **జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య**

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

అసంఘటిత రంగంలో పనిచేస్తూ ఈ శ్రమ్ పోర్టల్ లో పేరు నమోదు చేసుకొని ప్రమాదవశాత్తు చనిపోయిన, అంగవైకల్యం కలిగిన బాధిత కుటుంబాల నుండి నష్టపరిహారం కోసం ఫిబ్రవరి 19లోపు బాధిత కుటుంబాలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోర్టల్లో నమోదు చేసుకున్న వారు మరణించినా, అంగవైకల్యం కలిగిన వారి నామినీలకు రూ.2 లక్షలు, అంగవైకల్యం పొందిన కార్మికులకు రూ.లక్ష అందిస్తారని, ఈ మేరకు జిల్లాలోని లబ్ధిదారులందరూ కలెక్టరేట్లోని రెండో ఫ్లోర్‌లో ఎస్-25 రూంలో సహాయ కార్మిక అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తుతో పాటు మరణ ధ్రువీకరణ, ఆధార్ కార్డు, ఈ శ్రామ్ కార్డు, ఎఫ్ఐఆర్, పంచనామా, పోస్టుమార్టం రిపోర్టు, వైద్య ధ్రువపత్రం, నామిని బ్యాంక్ వివరాలు సమర్పించాలని సూచించారు. దరఖాస్తు ఫారం ఇతర వివరాలకు కార్యాలయాల పనివేళల్లో కలెక్టరేట్‌లోని ఎస్-25 నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు.



డాక్టర్ చుక్క రామయ్య పరామర్శ

- **ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూత**

నవతెలంగాణ - పాలకుర్తి

మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన జ్యోతి సోమక్క కొడకండ్ల మండలం నర్సింగాపురం తండా కు చెందిన భూక్యా అమ్రు దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన దుండిగ ఎల్లయ్య లు ఇటీవల మతి చెందారు. గురువారం బాధిత కుటుంబాలను డాక్టర్ చుక్క రామయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గూడూరు గ్రామ మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య పరామర్శించారు. ఒక్కొక్క కుటుంబానికి 50 కిలోల బియ్యం ఫౌండేషన్ తరపున అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్తారం గ్రామ ఎంపీటీసీ బొమ్మగాని మానస భాస్కర్ గౌడ్,ఫౌండేషన్ సభ్యులు నల్ల మాస రమేష్ గౌడ్,అనుముల మహేందర్, కొండపర్తి విష్ణు, బెల్లి దేవేందర్, పూజారి ఉమేష్, గుగ్గిళ్ళ ప్రేమ్ కుమార్, మంద సతీష్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం మహాదానం : లయన్స్ క్లబ్

నవతెలంగాణ - రఘునాథపల్లి

ఆకలితో ఉన్న వారి ఆకలి తీర్చేందుకు చేసే అన్నదానం మహాదానమని లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మాజీ జోనల్ చైర్మన్ ఊరెళ్ళి ఉపేందర్ అన్నారు. గురువారం తన మనుమరాలు వర్షిని పుట్టినరోజు సందర్భంగా జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ ఆసుపత్రిలో రోగులకు అన్నదానం చేశారు. దాతలు ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ రమేష్ మోహన్ రెడ్డి, క్లబ్ అధ్యక్షులు పండిట్ శంకర్ రెడ్డి, మినుముల శ్రీనివాస్ రెడ్డి, ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలనపై కళా ప్రదర్శన

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని కొత్తపల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల ముందు గురువారం ప్రజా పాలన ఆవశ్యకతపై కళా ప్రదర్శనల ద్వారా ప్రజలకు వివరించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాల్గొని ప్రభుత్వ సహకారంతోపాటు ప్రజల భాగస్వామ్యం అవసరమని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు జనగామ శంకర్, గట్ట గళ్ళ సంజీవ, బానోతు గణేష్, కారు పోతుల సోమన్న, పిన్నింటి రత్నం, పన్నీర్ శ్రీనివాస్, కెమిడి కనకరాజు, అనపర్తి సప్న, బిజ్జురి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

- **జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

నవతెలంగాణ-జనగామ

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు వారు రాణించేలా ప్రోత్సహించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలోని 13వార్డ్ ధర్మకంచ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అండర్-14 బాలుర బాలికల విభాగంలో జరిగిన కబడ్డీ రాష్ట్ర స్థాయి ముగింపు పోటీల్లో పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజర య్యారు. ముందుగా విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. క్రీడాకారులను కలిసి అభినందనలు తెలిపి విద్యార్థులతో కబడ్డీ ఆడారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. విద్యార్థి దశ నుంచే ఆటల పట్ల ఆసక్తిని పెంపొందించుకుని, నైపుణ్యంతో క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల అభివద్ధికి తనవంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. జిల్లా నుంచి పోయే విద్యార్థులకు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. పాఠశాలకు సంబంధిత సమస్యలు ఏమున్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని అన్నారు. పాఠశాలకు పెన్సింగ్ కోసం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించి త్వరితగా పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. అనంతరం అధికారులు, ఉపాధ్యాయులు, ఎమ్మెల్యే పల్లా కి మెమోంటో అందజేసి సన్మానించారు. సంప్రదాయ నత్య ప్రదర్శన చేసిన చిన్నారితోపాటు విద్యార్థినులను పల్లా అభినందించారు. .అనంతరం విజేతలకు బహుమతులు అందచేశారు.





ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె... నేడు జనగామలో జిల్లా సదస్సు

- **జయప్రదం చేయాలి**
- **ప్రజా సంఘాల నాయకులు**

నవతెలంగాణ-జనగామ

జనగామ:కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జనవరి 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల నాయకులు రాపర్తి రాజు, భూక్యా చందు నాయక్, సింగారపు రమేష్ పిలుపునిచ్చారు. గురువారం ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగిన సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ముఖ్య సమావేశం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సింగారపు రమేష్ అధ్యక్షతన జరిగింది. సీఐటీయూ ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శులు రాపర్తి రాజు, భూక్యా చందు నాయక్ పాల్గొని మాట్లాడుతూ... నేడు పార్టీ కార్యాలయంలో నిర్వహించు సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీజేపీ పదేండ్ల పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించిందన్నారు తద్వారా దేశం దివాలా తీసిందని అన్నారు. ప్రజల సంపద అంబానీ, అధాని వంటి కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టిందన్నారు. దేశానికి తిండి పెట్టే రైతాంగం పట్ల అనేక భారాలు మోపిందన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులను బలవంతంగా భూముల నుండి వెళ్ళగొట్టే ప్రయత్నం చేసిందన్నారు. రైతాంగ ఉద్యమాలకు తలోగ్గి కేంద్ర ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందన్నారు. కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చిందన్నారు. వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. ఉపాధి కూలీల జాబ్ కార్డులకు ఆధార్ అనుసంధానం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్వహించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. రాను రాను బడ్జెట్ ను తగ్గిస్తూ ఉపాధి హామీకి తూట్లు పొడుస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా జనవరి 26 నుండి ఫిబ్రవరి 16 వరకు వివిధ రూపాలలో బీజేపీని ఎండగడతామన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించడం ద్వారానే దేశ రాజ్యాంగాన్ని, లౌకికవాదాన్ని రక్షించుకోగలమని అన్నారు. ఈ సమావేశంలో సైటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పొత్కనూరి ఉపేందర్, జోగు ప్రకాష్ రామవాత్ మీట్యా నాయక్, గంగపురం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.





గొప్ప నాయకుడు 'ఎన్టీఆర్'

- **టీడీపీ మండల అధ్యక్షుడు వెంకన్న**

నవతెలంగాణ - పాలకుర్తి

తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన మహెూన్నతమైన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని టీడీపీ మండల అధ్యక్షుడు గజ్జెల్లి (ల్యాబ్)వెంకన్న అన్నారు. ఎన్టీఆర్ 28వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో ల్యాబ్ వెంకన్న ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి. ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ముఖ్యమంత్రి కాగానే ఉమ్మడి రాష్ట్రంలోని పటేల్, పట్వారి వ్యవస్థను రద్దుచేసి ప్రజల వద్దకే పాలన అందించిన మహెూన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టగానే 2రూ కిలో బియ్యం, జనతా వస్త్రాలు ,30 పెన్షన్ లాంటి అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత కూడా ఎన్టీఆర్ కు దక్కిందన్నారు ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గణపురం ఎల్లయ్య, టీఎన్ఎస్ఎఫ్ వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం కార్యదర్శి పసులాది ఉపేందర్, మండల ఉపాధ్యక్షులు గుగులోతు రమేష్ నాయక్, దర్దేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రాంరెడ్డి, పెద్ద వంగర మండల అధ్యక్షులు బయన్న బిక్షపతి, పార్టీ ముఖ్య నాయకులు శ్రీను, యాకన్నా గౌరయ్య, కమ్మగాని వెంకన్న గౌడ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'దూలమ్మ' కుటుంబానికి సీపీఐ(ఎం), కాంగ్రెస్ పరామర్శ

నవతెలంగాణ -పాలకుర్తి

మండలంలోని శాతపురం గ్రామానికి చెందిన గుగులోతు దూలమ్మ మతి చెందగా గురువారం బాధిత కుటుంబాన్ని సీపీఐ(ఎం), కాంగ్రెస్ పార్టీ నాయకులు వేరువేరుగా పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, టీపీసీసీ మాజీ కార్యదర్శి గంగు కష్ణమూర్తి పాల్గొని మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు నవ తెలంగాణ రిపోర్టర్ గుగులోతు దేవోజి మాతమూర్తి దూలమ్మ మతి బాధాకరమని అన్నారు. దేవోజిని ప్రజా సమస్యలు ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లేలా ప్రోత్సహించిన మహనీయురాలు దూలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక్, చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, తెలంగాణ రజక వత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎదునూరి మదర్, మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ముస్కు ఇంద్రారెడ్డి, పనికిరా రాజు , కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి గణేష్, మొలుగూరి యాకయ్య గౌడ్, భూమా రంగయ్య, లావుడ్యా భాస్కర్ నాయక్, కడుదుల విష్ణువర్ధన్ రెడ్డి , రాపర్తి కొమురయ్య, కె .కష్ణమూర్తి, గూగుల్ కిషన్, కర్ణూరి ప్రభాకర్, గోనే సోమయ్య తదితరులు పాల్గొన్నారు.





దేవోజీకి జర్నలిస్టుల పరామర్శ

సీనియర్ జర్నలిస్టు నవతెలంగాణ పాలకుర్తి మండల రిపోర్టర్ గుగులోతు దేవోజి మాతమూర్తి దూలమ్మ బుధవారం మతి చెందగా పాలకుర్తి మండలానికి చెందిన తోటి జర్నలిస్టులు చిట్యాల మధు, బాలగాని రమేష్ గౌడ్, చిదురాల ఎల్లయ్య జిలకర తిరుమల్, మామిండ్ల సోమయ్య, కత్తుల యాకయ్య, ఎడవల్లి సోము , సలేంద్ర సోమన్నలు మతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



రఘునాథపల్లిలో ఎన్టీఆర్ వర్ధంతి

నవతెలంగాణ - రఘునాథపల్లి

ఎన్టీఆర్ అమరహే ఎన్టీఆర్ జోహార తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీ స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 28వ వర్ధంతి సందర్భంగా ఈరోజు రఘునాథపల్లి మండల పార్టీ అద క్షులు బొక్క రామచంద్రయ్య గారు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి పండ్లు పంపిని చేయడంజరిగినది ఈ కార్యక్రమానికి మండల పార్టీ కార్యదర్శి కొంగరి నర్సింగరావు రాష్ట్ర నాయకులు ఎడ్ల మల్లేశం అడ్డూరి శ్రీనివాస్ ఉమ్మగొని నర్సయ్య జహంగీర్ జిల్లా నాయకులు మల్యాపురం చంద్రమౌళి తుడి యాదగిరి సుమన్ కొమరం జి నకిర్త సత్తయ్య బీర్రు యాదగిరి మండల నాయకులు నకిరేత వెంకటేష్ పొన్నాల బక్కయ్య శ్రీహరి దొమ్మాటి వెంకటేష్ చాతల రవి మాల మల్లేశం సీనియర్ నాయకులు గండికోట యాదగిరి పన్నాల వెంకటరమణ ఎండి అఫ్జల్ కాదునూరి మధుసూదన్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు

యువతలో పోటీతత్వం నెలకొల్పడమే లక్ష్యం

- **జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి**

నవతెలంగాణ-లింగాలఘనపురం

యువతలో పోటీతత్వం నెలకొల్పడమే తన ఏకైక లక్ష్యం అని జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. గురువారం మండలం కేంద్రంలో సంక్రాంతి పర్వదినాన స్థానిక యువత మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. అనంతరం విజేతలకు ప్రథమ బహుమతి రూ.15,000, ద్వితీయ బహుమతి రూ.10,000, అందజేశారు. మండలంలో రాబోవు రోజులో గ్రామీణ క్రీడలను ప్రోత్సహంగా మెగా టోర్నమెంట్ నిర్వహిస్తామని అన్నారు. యువత ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకొని భవిష్యత్‌లో రాణించాలన్నారు. మండలంలో ప్రభుత్వ నిధులతో అభివధి కార్యక్రమాలతో పాటు తాను గ్రంథాలయాలు, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ మల్ల శ్రీశైలం, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దుసరి గణపతి, స్థానిక సర్పంచ్ సాదం విజయమనోహర్, ఎంపీటీసీ కెమిడీ బిక్షపతి , ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేష్ ,నాయకులు కుమారస్వామి, రాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా ఎన్టీఆర్28వ వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో టీడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఎన్టీఆర్28వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీనాయకులు జనగామ వకీల్ రెడ్డి, మాజీ ఎంపీపీ నీలం స్వామి, శేఖర్ గుప్తా, గిరిబాబు, అఫ్జల్ మియా, టి శంకరయ్య, యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

- **పాల్గొన్న ఎంపీడీఓ రఘురామ కృష్ణంరాజు, ఎంఎన్ఓ డీవీఎల్ఎన్ మూర్తి**

నవతెలంగాణ-బచ్చన్నపేట

టీఎస్ యూటీఎఫ్ బచ్చన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం నూతన సంవత్సర -2024 కాలెండర్‌ను తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీఓ రఘురామ కష్ణంరాజు, ఎంఎన్ఓ డీవీఎల్ఎన్ మూర్తి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల శాఖ అధ్యక్షులు మాడిశెట్టి కష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి గుండె కనకయ్య, జిల్లా కార్యదర్శి మడూరి వెంకటేశ్వర్లు, మండల బాధ్యులు కే నరసింహారావు, మహేష్, సంజయ్ నాగేంద్ర, వీర్యనాయక్ , శ్రీనివాస్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ జిల్లా జడ్పీ ఛైర్మన్ బిందునాయక్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. . మండలంలోని 22 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సోసైటీ ఛైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సర్పంచ్ దనసరి కోటమ్మ, ఎంపీటీసీలు సనప సోమేష్, శైలజ - ప్రభాకర్ రెడ్డి, తమ్మిశెట్టి కుమారి, ఉప సర్పంచ్ వీరబొయిన కవిత - సంపత్, తహసిల్దార్ ఇమ్మానుయల్, మండల రెవిన్యూ, ప్రజా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దయాకర్‌కు ఎమ్మెల్సీ నిరాకరించడం దురదష్టకరం

నవతెలంగాణ-తొర్రూరు



అద్దంకి దయాకర్ కు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ నిరాకరించడం దురదృష్టకరమని జాతీయ మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు గుడిశాల నవీన్ అన్నారు. గురువారం తొర్రూరులో పట్టణ అధ్యక్షులు గార అనిల్ ఆధ్వర్యంలో ని రసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు గొడిశాల నవీన్ మాట్లాడుతూ గతకొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కష్టపడుతూ నిత్యం ప్రజల మధ్య లో ఉంటూ పార్టీ కోసం పనిచేసిన అద్దంకి దయాకర్ కి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ నిరాకరించడం దురదష్టకరమనిదీనిపై కాంగ్రెస్ పార్టీ పునరాలోచించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్ణయాలు కాంగ్రెస్ పార్టీ తీసుకుంటే మాలల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ పునరాలోచించి అద్దంకి దయాకర్ కి ఎమ్మెల్సీ బీఫామ్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎనమాల రాకేష్, మండల ఉపాధ్యక్షులు ధర్మయ్య, మహిళా నాయకురాలు సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొండా మురళీ సమీక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-గూడూరు



టిఆర్ఎస్ పార్టీ గూడూరు మండల యూత్ వార్కింగ్ ప్రెసిడెంట్ పేసరి శివ, పాటిమిది తండా ఉపసర్పంచ్ దామోదర్‌రెడ్డికాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ సీనియర్ నాయకులు కొండ మురళీ సమీక్షంలో హనుమకొండలో గురువారం కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా కొండ మురళికి పుష్పగుచ్చమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో దానాబోయిన మదు, రాకేశ్,మందుల ప్రవీణ్,ఊడుగుల మురళి, దానాబోయిన రాజు లతో మరికొందరు చేరారు.

వారితో టిఆర్ఎస్‌కు సంబంధం లేదు

నవతెలంగాణ-గూడూరు

టిఆర్ఎస్ పార్టీ విధి విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న వారిని గత డిసెంబర్‌లోనే టిఆర్ఎస్ పార్టీ నుండి టిఆర్ఎస్ మండల అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి బహిష్కరించినట్లు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి టిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం మండల టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ అన్నారు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ప్రచారం చేసుకుంటున్న పెసర శివ, దామోదర్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేదు అని టిఆర్ఎస్ పార్టీ పేరు వాడుకోవడం సరికాదని ఖండించారు.

ఎమ్మెల్యేకు కాంగ్రెస్ శ్రేణుల ఘన స్వాగతం



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మండలానికి వచ్చిన ఎమ్మెల్యే కోరం కనకయ్యకు మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పార్టీ కండువా వేసి సాధరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీఎంపీపీ గుగులోతు కిషన్ నాయక్, మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ తమ్మిశెట్టి కుమారి, సనప సోమేష్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు పోలేబోయిన వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు బోడ రమేష్, ధనసరి కోటమ్మ ఉప సర్పంచ్ గుంజ వీరాస్వామి, నాయకులు రాసమల్ల నాగేశ్వర రావు, తగిర సత్తిరెడ్డి, నాగరాజు, పగడాల శ్రీను, వెంకటపతి, నందగిరి భద్రయ్య, కాసం వెంకటరెడ్డి, రాధాకృష్ణ, చాట్లసంపత్, బొగ్గారాపు నాగేశ్వర రావు, మధుకర్ రాజు, భూక్యా రవి నాయక్, మండ నాగరాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-గూడూరు

టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం మండలంలోని జెడ్పిఎస్ఎస్ మచ్చర్ల లో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధనసరి రమేష్ , పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ గుగులోత్ మంగిలాల్ చేతులమీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ధనసరి రమేష్ మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ ఎల్లప్పుడూ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతోందని రాష్ట్రంలో పెద్ద సంఘంగా పేరుగాంచిందన్నారు అలాగే నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ప్రతి నెల 5వ తేది లోపు జీతాలు వేయాలని, పెండింగ్లో ఉన్న బిల్లులు విడుదల చేయాలనీ, 3 డిఎలను వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ ను రద్దు చేయాలని, పీఆర్సీ కూడా వెంటనే ప్రకటించాలన్నారు.

ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తేజవత్ రవీందర్ మరియు ఉపాధ్యాయులు సూర్యనారాయణ, ప్రభాకర్, రాజు, అనిల్ కుమార్, దేవేందర్, జ్యోతి సంధ్య చందా, యాకుబ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఇంటి పనులకు ప్రభుత్వ ట్యాంకర్

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మండలం దంటకుంట్లతండా గ్రామ పంచాయతీ పరిధిలో ఓ వ్యక్తి నూతన ఇంటిని నిర్మించుకుంటున్నాడు. నూతన ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం జీపీకి పంపిణీ చేసిన ట్రాక్టర్ ట్యాంకర్‌తో నీటిని సరఫరా చేస్తున్నారు. ఇలా ప్రైవేట్ వ్యక్తులు ఏ కార్యక్రమం చేసిన ట్యాంకర్ వాడుకోవటం అన్వాయితిగా మారిందని తండ ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామంలో పారుశుద్ధ్యం పనులు, మొక్కల పెంపకానికి ప్రభుత్వం ప్రతీగ్రామ పంచాయతీకి ట్రాక్టర్ ఇంజన్, ట్రాలీ, ట్యాంకర్ పంపిణీ చేసిన విషయం తెలిసిందే. కానీ పలు గ్రామ పంచాయతీల్లో ట్రాక్టర్ ను ప్రైవేట్ పనులకు ఉపయోగించుకుంటు గ్రామంలోని పారిశుధ్య పనుల. మొక్కల పెంపకంపై నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామంలో యువకులనుండి ఆరోపణలు ఉన్నాయి ,జీపీ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతుందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. తక్షణమే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పలువురు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని మన్నెగూడెం కాంగ్రెస్ నాయకుడు మెట్టు బచ్చులు (70) అనారోగ్యంతో మృతిచెందగా సర్పంచ్ వెంకటరమణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి నగేష్ గౌడ్, గ్రామఅధ్యక్షులు ఉప్పలయ్య, మండల నాయకులు కిరణ్, వెంకన్నలు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. వీరి వెంట రాసమల్ల వెంకన్న, రామోజీ, మగ్గా వెంకన్న పిట్టల రమేష్, వెంకన్న తదితరులు ఉన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50 వేల మంది పైగా ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టియు అనుబంధం) జిల్లా అధ్యక్షులు పాడియా బీకు అన్నారు. గురువారం తోరూరులోని ప్రజాపంద పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రథమ మహాసభ కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో గ్రామపంచాయతీ ఉద్యోగులకు, వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని, జీతాలు పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలని అన్నారు. జీవో నెంబర్ 50ని రద్దుచేసి గ్రామపంచాయతీ ఉద్యోగులను, వర్కర్లను పర్మినెంట్ చేయాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,800 గ్రామపంచాయతీలు ఉన్నాయని, రోజుకు 10 గంటల శ్రమ చేస్తున్నా వేతనాలు పెరగటం లేదని ఆరోపించారు. 2023 పిఆర్సి ప్రకారం 19 వేల నెల జీతం అమలు చేయాలని ఆయన కోరారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 34 రోజులు సమ్మె చేసినా కార్మికులకు ఇచ్చిన హామీ అమలు చేయకుండా ద్రోహం చేసిందని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక వర్గాన్ని వారి శ్రమను దోచుకోవటానికి ధనికులకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోళ్లను తీసుకురావటం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న ఇంకా అనేక సమస్యలను పరిష్కరించాలని లేకుంటే రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను నిలదీయటానికి కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రథమ మహాసభను విజయవంతం చేయండి...

జనవరి 28న నాగర్ కర్నూల్ జిల్లా వనపర్తి లో జరుగు రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా నాయకులు గుండాల సోమనరసయ్య పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బందు రాము, సంతోష్, వీరన్న, వెంకటయ్య, శేఖర్, లక్ష్మి, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుక టీఎస్ యూటీఎఫ్

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణలో ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్



నవతెలంగాణ-మరిపెడ

కార్మిక కర్షక ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన ప్రశ్నించే గొంతుక టీఎస్ యుటిఎఫ్ అని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ అన్నారు. గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో 2024 క్యాలెండర్,డైరిని, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల కోసం ఎన్నో పోరాటాలుచేసిన చరిత్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌కు ఉందన్నారు.ఈ ప్రభుత్వం ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ లను అమలు చేయడం కోసం తమవంతుగా సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం వివిధ పాఠశాలల్లో క్యాలెండర్లు ,డైరీ,ని ఆయా ప్రధానోపాధ్యాయులకుఅందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనాచారి, టీఎస్ యుటిఎఫ్ మరిపెడ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సిహెచ్ ప్రభాకర్, గోవర్ధన్, కోశాధికారి శ్యామ్, మంగు, మంగీలాల్ ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ రామకష్ణ, జె.వెంకటేశ్వర్లులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు అన్యాయం చేసిన బీఆర్ఎస్

నవతెలంగాణ-తొర్రూరు



బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులపై చిన్న చూపు చూస్తూ తీవ్రమైన అన్యాయం చేశారని టిపిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రేమన్న అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంనిరుద్యోగ భృతి, ప్రత్యేకమైన ఉద్యోగాలు, దళితులకు ఇంటికో ఉద్యోగం అంటూ పది సంవత్సరాల కాలంలో ఎటువంటి ఉద్యోగాలు ఇవ్వకుండా అన్యాయం చేసినారని ఆరోపించారు. అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగుల పదవీకాలం 61 సంవత్సరాలకు పెంచి నిరుద్యోగుల జీవితాలను నాశనం చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అందుకే నిరుద్యోగులు అందరం కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.

తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకొని ఉద్యోగుల పదవి విరమణ వయసు 54 సంవత్సరాలు తగ్గించి.. నిరుద్యోగులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బందు వెంకన్న, యాసారపు మల్లేష్, అశోక్, యాకన్న, సురేష్ బాబు, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

ఇక ప్రత్యేక అధికారుల పాలనేనా..?

- ఇప్పట్లో పల్లె పోరు లేనట్లే
- వివరాలు సేకరిస్తున్న అధికారులు

నవతెలంగాణ-తొర్రూరు



గ్రామపంచాయతీలో ప్రత్యేక పాలన దిశగా అడుగులు పడుతున్నాయి. ప్రస్తుత పాలకవర్గాల గడువు ఈ ఏడాది ఫిబ్రవరి 2వ తేదీతో ముగియనుంది. హాలోగా ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి ఏర్పాట్లు చేపట్టకపోవడం గమనార్హం. పార్లమెంటు ఎన్నికలు ముగిసే వరకు పంచాయతీ ఎన్నికలను నిర్వహించే అవకాశం లేకపోవడంతో ప్రత్యేక అధికారులను నియమించేందుకు ప్రభుత్వం యోచిస్తున్నట్లుగా తెలుస్తుంది. అధికారికంగా ఎలాంటి ఉత్తర్వులు అందనప్పటికీ అప్పటికప్పుడు ఇబ్బందులు పడకుండా ఉండేలా జిల్లాపంచాయతీ అధికారులు అంతర్గతంగా ఎన్నికలకు సంబంధం లేనటువంటి మండల స్థాయి అధికారుల వివరాలు సేకరించే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది.

ఎన్నికలు ఇప్పట్లో లేనట్లే ...

జిల్లాలో 461 గ్రామపంచాయతీలు ఉండగా 4030 వార్డు సభ్యుల స్థానాలు ఉన్నాయి. 2019లో వీటికి మూడు విడతలుగా ఎలక్షన్ కమిషన్ ఎన్నికలు నిర్వహించింది. ఇందులో గెలుపొందిన సర్పంచులు ఫిబ్రవరి 2వ తేదీ వరకు బాధ్యతలు స్వీకరిస్తారు. మరో 15 రోజుల్లో వీరి పదవీకాలం ముగియనుంది. అయితే ఇప్పటివరకు ఎలాంటి ఏర్పాట్లు చేపట్టలేదు. లోక్‌సభ ఎన్నికలు ముగిసే వరకు ఆగాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో స్పెషల్ ఆఫీసర్ల పాలనకు మొగ్గుచూపే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

ప్రత్యేక అధికారుల పాలన...

ప్రస్తుత సర్పంచుల పదవీకాలం ముగిసినా వారి నే పర్సన్ ఇన్చార్జీలుగా కొనసాగించే అవకాశం లేదు. 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం పాలకవర్గాల గడువు ముగిసేలోపు ఎన్నికలు నిర్వహించాలి. లేదంటే ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించాలని చ ట్టంలో స్పష్టం చేసింది. ఈ దిశగానే ప్రభుత్వం యోచి స్తున్నట్లుగా తెలుస్తుంది. ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ఉత్తర్వులు అందక పోయినప్పటికీ అంతర్గత ఆదేశాల మేరకు ఆయా పంచాయతీల పర్సన్ ఇన్చార్జీ లుగా నియమించే అధికారుల వివరాలను ఉన్నతాధికారులు సేకరిస్తున్నట్లుగా తెలుస్తుంది. ఎంపీ ఎన్నికలకు సంబంధం లేనటువంటి వారిని గుర్తిస్తున్నారు. మేజర్ గ్రామపంచాయతీలకు జిల్లాస్థాయి అధికారులను నియమించే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మిగతా పంచాయతీలకు ఎన్నికలతో ప్రత్యక్ష సంబంధం లేని మండల స్థాయి అధికారులను నియమించనున్నట్లుగా తెలుస్తుంది.

ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు : హరి ప్రసాద్, డీపీఓ

జీపీల్లో ప్రస్తుత పాలకవర్గాల కాలపరిమితి ఫిబ్రవరి 2తో ముగియనుంది. గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలనకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ఉత్తర్వులు రాలేదు. నిర్దిష్ట గడువులోపు ఎన్నికలకు అవకాశం లేకపోవడంతో స్పెషల్ ఆఫీసర్లపాలనకే అవకాశం. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటాం.

భవన నిర్మాణ కార్మికుల కూలీరేట్లు పెంచాలి : సీఐటీయూ

నవతెలంగాణ-గార్ల



రోజుకు రోజు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా భవన నిర్మాణ కార్మికులకు కూలీ రేట్లు పెంచాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల కూలీ ధరలు పెంచాలని తెలంగాణ బిల్డింగ్ మరియు అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె గురు వారానికి 5వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణం లోని పలు సుతారి కూలీల అడ్డ సెంటర్‌లలో కార్మికులు,కూలీ లు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా బియ్యం ధరలు విపరీతంగా పెరిగాయని, నిత్యావసర వస్తువుల ధరలు, కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు.

చాలీచాలని కూలీ ధరలతో నిత్యం అ డ్డాల మీదకు వచ్చిన కొన్ని సందర్భాలలో పనులు దొ రకని పరిస్థితి నెలకొందని, పెరిగిన ధరలకు అను గుణంగా కూలీ ధరలు పెంచాలని, 45 సంవత్సరాలు నిండిన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి పెన్షన్ లు, ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమం లో నాయకులు,మేస్త్రి లు జడ శ్రీను, మౌలానా,వీరయ్య, సత్యం,లల్లు, వెంకన్న , రవీందర్ బి వెంకన్న, సత్తి, ఎల్లయ్య , మాధవరావు, నాగేశ్వరరావు,లాలు, ఏసు, యాదగిరి మేస్త్రీలు నాగరాజు, అక్బర్ ,డెక్కన్, రవి, రాజు, మహమ్మద్, నాగేశ్వరరావు, బుజ్జి, చిట్టి, ఉపేందర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ, పురుషులకు సమాన హక్కు కల్పించాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలం పెనుగొండ గ్రామములోని జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం కాలేరు యాదగిరి ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారు బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ మాట్లాడుతూ బాలికల హక్కుల గురించి తెలియ చేయడము అయినది . బాలికలు వాళ్ళకి ఉన్న హక్కులను సద్వియోగము చేసుకోవాలని అమ్మాయిలకు రక్షణ కరువైందని వారి పట్ల లింగ వివక్షత చూపుతున్నారని అన్నారు. అమ్మాయిలను కూడా అబ్బాయిలతో సమానంగా చూడాలని తెలియజేసారు. పిల్లలు మంచి పోషకాహారం తీసుకొని భవిష్యత్తులో పిల్లలు గొప్పగా ఎదగాలని తెలియజేశారు.

బాల్య వివాహాలు గురించి, పిల్లల అక్రమ రవాణా గురించి తెలియ చేయడం అయినది, మరియు వ్యక్తిగత పరిశుభ్రత గురించి హెల్ప్ లైన్ నంబర్స్ 1098,181,100,1930 గురించి చెప్పడము అయినది. అమ్మాయిలకి శానిటరి నాప్కిన్స్ పంపిణీ చేయడము జరిగింది. ఈ కార్యక్రమంలో గురునాథం, అంజయ్య, ఉపాధ్యాయునులు విద్యార్థులు, మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ సంధ్యారాణి, రాకేష్ లు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు స్ఫూర్తిదాయకం



నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలోని వివేకానంద సెంటర్లో కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న హంగర్ రిలీఫ్ 18వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని మామిడి అశోక్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం తమ సొంత గ్రామంలో నిర్వహించడం చాలా సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మామిడి శోభన్ బాబు మాట్లాడు తూ లయన్స్ క్లబ్ వారు 30 రోజులపాటు అన్నదాన కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కేసముద్రం లయన్స్ క్లబ్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి శోభన్ బాబు, క్లబ్ ప్రెసిడెంట్ లయన్ బెజ్జం ప్రేమ్ కుమార్, ట్రెజరర్ లయన్ సామకూర నరసయ్య, లయన్ మామిడి అశోక్, పాస్ట్ జెడ్‌సి ఎర్రం శ్రీరాములు, ఫాస్ట్ ట్రెజరర్ చింత కరుణాకర్ , ఫాస్ట్ ట్రెజరర్ గంజి వీరేందర్ రెడ్డి ,కొడకండ్ల ప్రభాకర్ ,లయన్ మడిపెద్ది వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మిర్చి కొనుగోళ్లు ప్రారంభించాలని వినతి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం జాతీయ వ్యవ సాయ మార్కెట్లో మిర్చి కొనుగోలను ప్రారంభిం చాలని కేసంద్రం వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక హెూదా కార్యదర్శి కేసంద్రంకు రైతు సంఘం నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మిర్చి పంట చేతికొచ్చే సమయం అవుతున్నది కావున కేసంద్రం వ్యవసాయ మార్కెట్లో మిర్చి వ్యాపారం ప్రారంభించాలని కోరారు అంతేకాకుండా కమి షన్ లేకుండా తీసుకోవాలి 100 గ్రాములు తూకం వరకు పైసలు కట్టివ్వాలి గన్నీ బ్యాంకు ఖరీదు ఇవ్వాలి ఏ రోజు పైసలు అదే రోజు రైతుకు ఇవ్వవలెనని పేర్కొన్నారు పైన చెప్పినటువంటి డిమాండ్లకు అనుగుణంగా మిర్చి మార్కెట్‌ను ప్రారంభించి కొనుగోలు చేపట్టాలని రైతు సంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతు సంఘం అధ్యక్షులు పోలేపల్లి చెన్నారెడ్డి, జిల్లా రైతుసంఘం నాయకులు మారుతినేని పాపారావు, తెలంగాణ రైతు సంఘం మండల రైతు బొబ్బాల యాకుబ్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రైతుసంఘం అధ్యక్షులు తోట వెంకన్న, ఆకుల సుధాకర్, జిల్లా రైతు సంఘం అఖిల భారత రైతు సంఘం నాయకులు ఎస్కే మౌలానా తదితర రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

షటిల్ విజేతలకు బహుమతులు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షటిల్ టోర్నమెంట్ లో భాగంగా మొదటి బహుమతి గెలుచుకున్న కేసముద్రం పట్టణ లక్ష్మీనగర్‌కు చెందిన కన్నేబోయిన యాకన్న-మహేందర్ కు ట్రోఫీ , రూ. 10 వేల ప్రైజ్ మనీ కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ అల్లం నాగేశ్వరరావు అందించగా ద్వితీయ బహు మతి గెలుపొందిన రాకేశ్- శ్రీధర్‌ను ట్రోఫీ రూ.5వేల ప్రైజ్ మనిని షేక్ ఫాయాజ్ భాయ్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఎండి. సమీర్,అభి,విష్ణు కాంగ్రెస్ పార్టీ నాయకులు విక్కి నాయక్,అల్లం గణేష్,తోట అఖిల్,కోదండ పాణి ,హరికష్ణ ,యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు హెచ్ఐవీ పరీక్ష చేయించుకోవాలి

- వైజీఆర్ కేర్ స్వచ్ఛంద సేవా సంస్థ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలని వైజీఆర్ కేర్ స్వచ్ఛంద సేవా సంస్థ లింక్ వర్కర్స్ టి కిషన్, బి రాము అన్నారు. గురువారం మండలంలోని పస్రా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గర్భిణులు తప్పనిసరిగా హెచ్ఐవీ పరీక్ష చేయించుకోవాలని, తల్లికి ఒకవేళ హెచ్ఐవి నిర్ధారణ అయితే బిడ్డకు సోకకుండా చికిత్స తీసుకోవాలని అన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి హెచ్ఐవీ పరీక్షలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్ ఎండి అంజుమ్, కారోబార్ సీతారాములు, అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్లు అటెండర్ తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.





జాతర పనులు పూర్తి చేయాలి : ఎమ్మెల్యే, కలెక్టర్

నవతెలంగాణ-రేగొండ

మినీ మేడారం జాతర పనులను త్వరితగా పూర్తి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం రేగొండ మండలంలోని తిరుమలగిరి శివారు బుగులోని గుట్టల సమీపంలో సమ్మక్క సారక్క జాతర గద్దెల వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. జాతర ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం రెండు బోరు బావులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతరలో స్నానాల ఘట్టాల వద్ద తాత్కాలిక స్నానపు గదులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పాండవుల గుట్టల నుండి జాతర వరకు వచ్చే రహదారి వర్షాల వల్ల దెబ్బతినడంతో తాత్కాలిక రోడ్డు మరమ్మత్తు పనులు చేయాలని సూచించారు. జగ్గయ్యపేట, తిరుమలగిరి నుండి వచ్చే రోడ్లను మరమ్మత్తులను చేయాలని ఆదేశించారు. బుగులోని వెంకటేశ్వర స్వామి, లక్ష్మి నరసింహస్వామి ఆలయాలకు శాశ్వత అభివృద్ధి పనులను చేస్తానని హామీ ఇచ్చారు. బాగిర్తి పేట ఎక్స్ రోడ్ నుంచి కోటంచ ఆలయం వరకు బీటీ రోడ్డును మంజూరు చేయించి త్వరలోనే పనులను ప్రారంభిస్తానని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం జాతరలో అన్ని ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్, మండల స్పెషల్ ఆఫీసర్ సామ్యూల్, ఎంపీడీవో సురేందర్, తాసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీఓ రాంప్రసాద్, పి ఆర్ ఏ ఈ సతీష్ బాబు, ఏపీఓ అలీం, స్థానిక సర్పంచ్ కట్ల రాణి మధుసూదన్, ఎంపీటీసీ గంట గోపాల్, జాతర కమిటీ చైర్మన్ పర్శ శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు నిమ్మల విజేందర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయ ణరావు అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ అంబేద్కర్ క్రీడామైదానంలో జరిగిన హాకీ పోటీలకు జీఎం బళ్లారి శ్రీనివాసరావు అధ్యక్షతవహించగా ఎమ్మెల్యేతో పాటు ఎస్వి కే శ్రీనివాస్-డైరెక్టర్(ఆపరేషన్స్) పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఒలింపిక్ పతాకావిష్కరణ చేశరు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని సూచించారు. జీఎం(పర్సనల్) వెల్ఫేర్అండ్ ఆర్సీ కే బసవయ్య, జీఎం(సిపీఅండ్‌పి) జక్కం రమేష్, సీఎంఓఏఐ సింగరేణి అధ్యక్షులు, గుర్తింపు సంఘం నాయకులు(ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ) కొరిమి రాజ్‌కుమార్, ప్రాతినిధ్య కార్మిక సంఘం నాయకులు-ఐ ఎన్‌టియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పోగుల ధర్మపురి, ఏరియా అధికార ప్రతినిధి, డీజీఎం(పర్సనల్) అజ్మీర తుకారం, స్పోర్ట్స్ అధికారి (కార్పొరేట్) జీకే కిరణ్ కుమార్, అన్ని విభాగాల ఉన్నతాధికారులు, అన్ని ఏరియాల స్పోర్ట్స్ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పని చేయాలి : కలెక్టర్ భవేష్ మిశ్రా


నవతెలంగాణ భూపాలపల్లి



ఉద్యోగులందరూ కష్టపడి పనిచేసి వెనుకబడ్డ జిల్లా భూపాలపల్లిని ఉత్తమ జిల్లాగా అభివృద్ధి దిశగా పయనింప చేయాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బూరుగు రవి ఆధ్వర్యంలో సంఘ బాధ్యులు ఉద్యోగులు జిల్లా కలెక్టర్‌ను కలిసి టీఎన్జీఓస్ యూనియన్ భూపాలపల్లి జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోఎస్ జిల్లా కార్యదర్శి దశరథ రామారావు, కేంద్ర సంఘ నాయకులు, హరికృష్ణ, ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్, షఫీ అహ్మద్, అసోసియేట్ ప్రెసిడెంట్, సురేందర్ రెడ్డి, కోశాధికారి,అన్వర్లా బిగ్, ఉపాధ్యక్షులు, అలివేలు, మోతే వేణు, మహమ్మద్ గౌస్, వంశీకష్ణ, సాగర్, తిరుపతి రెడ్డి, సహ కార్యదర్శులు, సత్యనారాయణ, కే మనీషా, ప్రవీణ్, కిరణ్, వినోద, ఈశ్వర్, శంకర్, విద్యా సాగర్, మహేందర్, పబ్లిసిటీ సెక్రటరీ, కే శ్రీదేవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, జమాల్, సుధాకర్. చిట్యాల యూనిట్ అధ్యక్షులు, సాంబశివరావు, ప్రవీణ్, రవీందర్, కాటారం యూనిట్ అధ్యక్షులు వీర బొజ్జ, భూపాలపల్లి సిటీ అధ్యక్షులు ప్రవీణ్, కార్యదర్శి విజయబాబు, రవీందర్ రెడ్డి, ప్రశాంత్, రాజు, ప్రశాంత్, ఐసిడిఎస్, అరుణ, జిల్లా బాధ్యులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి : జెడ్పీ సీఈఓ

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లా వ్యాప్తంగా జిల్లా పరిషత్, మండల పరిషత్‌ల ద్వారా 15 ఫైనాన్స్, యస్‌యఫ్‌సి నిధులతో మంజూరు చేయబడిన పనులను 31 జనవరి 2024 లోపు పూర్తి చేయాలని జెడ్పీ సీఈవో ఎల్ విజయలక్ష్మి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో జిల్లాలోని ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ... 2021-22 నుండి 2023- 24 వరకు ఎస్‌ఎఫ్‌సీ, 15వ ఫైనాన్స్ స్పెషల్ గ్రాంట్స్ ద్వారా వివిధ మండలాల పరిధిలో మంజూరైన పనులను పూర్తి చేసి బిల్లుల చెల్లింపులు చేసి యుటిలైజేషన్ సర్టిఫికేట్ పంపిస్తే తదుపరి నిధులు విడుదలవుతాయని తెలిపారు. ఈ సమావేశంలో పిఆర్ ఈఈ దిలీప్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, డిప్యూటీ ఈఈలు, ఏఈలు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

22న జేవీవీ ఆధ్వర్యంలో చెకుముకి పోటీలు

నవతెలంగాణ -మహాముత్తారం



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 22వ తేదీన పాఠశాల స్థాయిలో జరుగనున్న చెకుముకి టాలెంట్ టెస్ట్ పేపర్లను మహాముత్తారం మండల పరిధిలోని మహాముత్తారం, ములుగుపల్లి నల్లగుంట మీనాజీపేట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, మహాముత్తారం కేజీబీవీ, దొబ్బలపాడు మాడల్ స్కూల్‌లో అందజేశారు. 22 న పరీక్షలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానంలో ముగ్గురిని జిల్లా స్థాయికి పంపాలని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు తెలిపారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి : మంత్రి డాక్టర్ దనసరి సీతక్క

నవతెలంగాణ-భూపాలపల్లి

వన దేవతల దర్శనం కోసం వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) ఆదేశించారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ములుగు నియోజకవర్గం భూపాలపల్లి మండల పరిధి గుర్రంపేట శివారులో జరిగే మినీ మేడారం జాతర స్థలాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి పరిశీలించారు. అనంతరం సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకున్నారు. జాతర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గుర్రంపేట మినీ మేడారం జాతరకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, రూ.15 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం భూపాలపల్లి రూరల్ మండలం ఆముదాల పల్లి శివారులో



జరిగే మినీ మేడారం జాతర స్థలాన్ని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పరిశీలించారు. ప్రధాన రహదారి నుండి గద్దెల వద్దకు గల మట్టి రోడ్డు పక్కన చెట్ల పొదలు తొలగించి రోడ్డు మరమ్మత్తు చేయాలన్నారు. అక్కడి నుండి కమలాపూర్, రాంపూర్ మధ్య రహదారి పక్కన గల గట్టమ్మ దేవాలయం వద్దకు చేరుకొని మేడారం జాతర సమయంలో తాగు నీరు, లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భూపాలపల్లి నుండి రాంపూర్ వెళ్లే రహదారి పై ప్రమాదకరంగా ఉన్న పెద్ద చెట్టును గ్రామ సభలో తీర్మానం చేసి తొలగించాలన్నారు. అక్కడి నుండి రేగొండ మండలం తిరుమలగిరి శివారులో జరిగే మినీ మేడం జాతర స్థలానికి చేరుకొని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న నూతన బోర్‌ను ప్రారంభించారు. మినీ మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద రహదారి పక్కన గుంతలు మట్టితో శాశ్వతంగా పూడ్చి వేయాలన్నారు. మహిళలకు స్నానాలకు, దుస్తులు మార్చుకునేందుకు తాత్కాలిక గదులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ సౌకర్యం మెరుగు పరిచి ఫ్లెడ్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. రేగొండ మండలం కొత్తపల్లి నుండి పాండవుల గుట్ట మీదుగా మినీ మేడారం జాతరకు వచ్చే రోడ్డు కిలో మీటర్ మేర అస్తవ్యస్తంగా ఉందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలుపగా వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో జరిగే మినీ మేడారం జాతరలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రేగొండ మండలంలోని కోటంచ లక్ష్మీనరసింహస్వామి, భుగులోని వెంకటేశ్వర స్వామి దేవస్థానాలకు శాశ్వత కట్టడాలు రోడ్డు నిర్మాణం చేపట్టడం కోసం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రంలో సంబంధిత అధికారులు తాసిల్దారులు ఎంపీడీవోలు , సర్పంచులు, మండల ప్రత్యేక అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ములుగు ప్రాంత అభివృద్ధే లక్ష్యం : మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు

ములుగు ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకువెళ్లే లక్ష్యంతో పని చేస్తానని మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ములుగు జిల్లా ములుగు గ్రామపంచాయతీ పాలకమండలి ఆధ్వర్యంలో గురువారం ములుగు గ్రామపంచాయతీ కార్యాలయంలో సీతక్కను పాలక వర్గం సభ్యులు ఘనంగా సన్మానించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ హాజరయ్యారు. అనంతరం అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్‌కు వేద పండితులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ



ప్రతి గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అందరూ సహకరించాలని కోరారు. ములుగు జిల్లా కేంద్రంలో మోడల్ మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. శిథిలావస్థలో ఉన్న బస్టాండ్‌ను తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మారుమూల ప్రాంతం నుంచి అంచెలంచెలుగా ఎదిగిన నేతగా మంత్రి సీతక్క ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా ఉన్నారని అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో సైతం ఎంతో మందికి అండగా ఉన్నారని, స్థానిక ఎమ్మెల్యే మంత్రిగా ఉండటం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ, సీఈఓ ప్రసూన రాణీ, జిల్లా పంచాయతి అధికారి వెంకయ్య, డీఎల్ పి ఓ స్వరూప రాణి, స్థానిక సర్పంచ్ బండారి నిర్మల, ఉప సర్పంచ్ వంగ సుమలత, పంచాయతి పాలక వర్గం సభ్యులు పాల్గొన్నారు.

సింగరేణి సీఎండీ పర్యటనను అడ్డుకుంటాం : కాలనీవాసులు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఓపెన్‌కాస్ట్ ప్రభావిత శాంతినగర్ కాలనీ సమస్యను సింగరేణి అధికారులు పరిష్కరించక పోతే ఓసి-2 పనులను నిలిపి వేయడమే కాకుండా ఈ నెల 21 న భూపాలపల్లికి వస్తున్న సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్‌ను అడ్డుకుంటామని కాలనీ వాసులు యాజమాన్యాన్ని హెచ్చరించారు. గురువారం భూపాలపల్లి పర్యటనకు వచ్చిన సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్ ఎస్వి కే శ్రీనివాస్‌ను కాలనీ వాసులు కలిసి వినతిపత్రం అందించారు.



ఓపెన్‌కాస్టు ప్రాజెక్ట్-2 ఏర్పడిన నాటి నుంచి శాంతినగర్‌కాలనీ వాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. బాంబ్ బ్లాసింగ్ వల్ల నివాస గృహాలు పగుళ్లు బారుతున్నాయని, పలువురి ఇళ్ల, ఇంటి గోడలు కులినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఓపెన్‌కాస్టు నుంచి వచ్చే దుమ్ము, దూళి వలన శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని, చిన్న పిల్లలు తరుచు వ్యాధుల బారీన పడుతున్నట్లు తెలిపారు. ఈవిషయమై పలుమార్లు సంస్థ డైరెక్టర్‌లకు విన్నవించినా ఫలితం లేదని వాపోయారు. దీంతో విసిగి వేసారిన కాలనీ వాసులు ఓసీ ని నిలిపి వేసేందుకు సిద్ధమయ్యామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తిక్క ప్రవీణ్, అంబాల శ్రీనివాస్, మంతెన సాంబయ్య, ఎడ్ల కిష్టయ్య, సుభాష్, మదు, సంపత్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ బోర్డు అవినీతిని నిర్మూలిస్తాం

- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

మెడికల్ బోర్డులో జరుగుతున్న అవినీతి దందాను సమూలంగా నిర్మూలిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజ్‌కుమార్ మాట్లాడుతూ... ఎన్నికలు కాక ముందు నుంచి రిటైర్డ్ కార్మికులకు రావాల్సిన 32శాతం లాభాల వాటా, 11వ వేజ్ బోర్డు ఏరియర్స్, దీపావళి బోనస్ చెల్లింపు, కోసం అనేక సార్లు యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి ఇప్పించిన ఘనత ఏఐటీయూసీదేనని అన్నారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా గెలిచిన తర్వాత సింగరేణి సీఎండీ బలరాం నాయక్‌ను ఈ నెల 8న కలిసి రిటైర్డ్ కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను వారి అకౌంట్స్‌లో జమ చేయాలని మెమోరాండం ఇచ్చామన్నారు. దాని ఫలితంగా ఈ 19న లాభాల్లో వాటా 32 శాతం చెల్లిస్తారని అన్నారు. ఈనెల 21 దీపావళి బోనస్ చెల్లింపునకు వచ్చే నెల 06న 11వ ఏజ్ బోర్డు ఏరియర్స్ చెల్లింపునకు యాజమాన్యం అంగీకరించిందని అన్నారు. గతంలో మాదిరిగా వీఆర్ఎస్ పద్ధతిలో తండ్రి కొడుకుల ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్తగా చేరే యువ కార్మికుల పేర్లలో చిన్నచిన్న తప్పులు ఉండడం వల్ల వారి తప్పులను హెడ్ ఆఫీస్ కి పంపించకుండా అక్కడే సరిచేసి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు వచ్చే ప్రమోషన్ల విషయంలో కూడా పారదర్శకంగా వ్యవహరించి ఇలాంటి పైరవీలకు తావు ఇవ్వకుండా ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా పోరాటాలు చేస్తామని కార్మికుల హక్కుల సాధనలో ఏఐటీయూసీ ముందుంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి మోటా పలుకుల రమేష్, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, ఫిట్ సెక్రెటరీ ఎండి కరీముల్లా, రాజారాం



రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి : టీజేఎస్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈనెల 21న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు రత్నం కిరణ్ కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని బాతాల రాజు భవనంలో సదస్సు గోడపత్రికను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర పునర్విభజన సమంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పది సంవత్సరాలుగా ఏ ఒక్కటి అమలు చేయక తెలంగాణ ప్రాంతం పట్ల వివక్ష చూపడం తగదన్నారు. బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ, కాజీపేట నందు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉమ్మడి రాష్ట్ర స్థాయి సంస్థలను, ఆస్తులను వెంటనే విభజించాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోని ఉద్యోగుల విభజన చేసి తెలంగాణ ఉద్యోగులను వెనక్కు పంపాలని కోరారు. కృష్ణా నది జలాల్లో న్యాయమైన తెలంగాణ వాటా తేల్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో హార్టికల్చర్ యూనివర్సిటీ వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. విభజన హామీలను



అమలు కోసం హైదరాబాదులోని ఖైరతాబాద్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవనంలో నిర్వహించే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కన్వీనర్ కామెర గట్టయ్య దాసరి జనార్ధన్, శ్రీధర్, నామాల శ్రీనివాస్ ,జయశంకర్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.


రెండో విడత దళితబంధు నిధులు విడుదల చేయాలని ధర్నా, నిరసన

నవతెలంగాణ -ములుగు

రెండవ విడత దళితబంధుకింద ఎంపికైన 1100 మందికి వారి ఖాతాలలో డబ్బులు వెంటనే జమ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం దళిత బంధు సాధన కమిటీ జిల్లా అధ్యక్షులు కోకిల మహేష్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి ధర్నాకు దిగిన దళిత బంధు సాధన కమిటీ జిల్లా అధ్యక్షులు కోకిల మహేష్‌ను అరెస్టు చేసి ములుగు పోలిస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై మహేష్‌ను విడుదల చేశారు. అనంతరం మహేష్, దళిత బంధు లబ్ధిదారులు కర్రి శ్యాంబాబు కంపల్లి బాబు, మిదిగొండ రాజేంద్రప్రసాద్, పుట్ల మోహన్, చంద్రబాబు, మండల జిల్లా దళిత బంధు నాయకులు ఆర్డీఓకు, ఎస్సీ



కార్పొరేషన్ సంబంధిత అధికారులకు వివరించారు. ప్రభుత్వానికి నివేదిక పంపి తక్షణం నిధులను లబ్ధిదారుల ఖాతాలో జమ చేసే విధంగా చొరవ చూపాలని మహేష్ కోరారు. అంతకు ముందు దళిత బంధు రాదేమోనని అభద్రత భావానికి లోనై ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లోని వాటర్



ట్యాంకు పైకి ఎక్కి కవ్వంపల్లి బాబు, మీదిగొండ రాజేంద్రప్రసాద్, ఊట్ల మోహన్ లు నిరసనను వ్యక్తం చేశారు. కలెక్టర్, మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చేవరకు దిగేది లేదని ఒంటిపై పెట్రోల్ పోసుకున్నారు. అనంతరం అధికారుల హామీతో కిందికి దిగివచ్చి వారి బాదలను అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గట్టయ్య, చింతరాజు, పసుల కార్తీక్, కనకం లింగమూర్తి, గజ్జి నగేష్, రాగల రాజు, చంద్రబాబు, శ్రీనివాస్, అలాగే ములుగు మండల, జిల్లా దళిత బంధు లబ్ధిదారులు నాయకులు పాల్గొన్నారు.

పనులు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ ఇలా

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఏటూర్ నాగారం ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న వికాస భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేసి త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వికాస భవనంలో దివ్యాంగ విద్యార్థుల కోసం ఒకే చోట వసతి, విద్య అందించడం జరుగుతుందని అన్నారు. భవన నిర్మాణానికి ప్రభుత్వం రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించిందని, అదే ఆవరణలో 10 గుంటల స్థలాన్ని పోలిస్ భరోసా కేంద్రానికి కేటాయించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, ఐటీడీఏ డీఈ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ జాంకు తావివ్వం : జిల్లా ఎస్పీ శబరిష్

నవతెలంగాణ - ములుగు



మేడారం వెళ్లే భక్తులకు ట్రాఫిక్ జాంకు తావివ్వకుండా వాహనాలకు మళ్లిం పునకు ప్రత్యేక దారులను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష తెలిపారు. గురువారం గట్టమ్మ దేవాలయం వద్ద ఏర్పాటును ఎస్పీ పరిశీలించి మాట్లాడారు. వరంగల్ - మేడారం వెళ్లే మార్గంలో పట్టణ ప్రారంభం నందు రహదారి వెంబడి కొలువుదీరి ఉన్న ఘట్టమ్మ తల్లికి తొలి పూజలు జరిపాకే మేడారం సమ్మక్క సారలమ్మకు బయలుదేరి వెళ్తారని ఆర్టీసి బస్సులను ప్రైవేట్ వాహనాలను ద్విచక్ర వాహనాలను క్రమపద్ధతిలో మళ్లించేందుకు రూట్ మ్యాప్ ను రూపొందించామన్నారు. వాహనాల రద్దీని తగ్గించేందుకు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. రాత్రివేళల్లో డైవర్షన్ పాయింట్స్‌లో రేడియం స్టికెర్స్ తో సూచిక బోర్డ్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ములుగు ఆర్డిఓ కే సత్యపాల్ రెడ్డి, పీఆర్ ఈఈ అజయ్ కుమార్, ములుగు డీఎస్పీ రవీందర్, ఎస్ఐ ములుగు వెంకటేశ్వర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ పథకాలపై అవగాహన

నవతెలంగాణ - ములుగు



ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలైన ఆయుష్మాన్ భారత్, ముద్ర, ఉజ్వల పిఎంఎస్వైపై ప్రజలకు గురువారం డిప్యూటీ సెక్రటరీ రఘువంశి అవగాహన కల్పించారు. గురువారం వెంకటాపూర్ మండలంలోని అడవి రంగాపూర్ గ్రామంలో వికసిత్ భారత సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. అసిస్టెంట్ సెక్రటరీ వీపీ బాలతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్, వైద్యాధికారులు శ్రీకాంత్, రాజకుమార్, డిపిఓ సరిత, సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని నోటీస్‌లు పంపిణీ

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం మహా జాతర లో జ్యూట్ బ్యాగులనే వినియోగించాలని, ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించరాదని గ్రామ పంచాయతీ పాలకమండలి నిషేధం విధించిందని, సర్పంచ్ బాబు రావు, కార్యదర్శి కొర్నెబెల్లి సతీష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది శుక్రవారం మేడారంలోని షాపులలో ప్లాస్టిక్ సంచులను వాడొద్దని, కాటన్ బ్యాగులు వాడాలని నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడారం మహా జాతరలో ప్లాస్టిక్ కవర్ వద్దు - కాటన్ సంచి ముద్దు " అనే నినాదం ఉన్న పోస్టర్, కాటన్ బ్యాగ్‌ల వాల్‌పోస్టర్లు అంటించారు. జాతరలో ప్లాస్టిక్ కవర్ బదులుగా కాటన్ బ్యాగులను ఉపయోగించాలని అన్నారు.

వీడీసీ వర్కులు ఇవ్వాలి : అభ్యుదయ యువజన సంఘం

నవతెలంగాణ -తాడ్వాయి



మేడారం మహా జాతరకు 25 లక్షల లోపు వీడీసీ వర్కులను తమ సంఘానికి ఇవ్వాలని మేడారం అభ్యుదయ యువజన సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన బోజారావు కోరారు. శుక్రవారం స్థానిక సంఘం కార్యాలయంలో యువ నాయకుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. మేడారం మహా జాతరకు సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు గోవిందరాజు వనదేవతలను తీసుకొచ్చేటప్పుడు ఆదివాసి యూత్ నాయకులు ఎంతో కీలకమైన ఘట్టమని అన్నారు. అధికారులు గిరిజనేతరులతో కుమ్మక్కై స్థానికేతరులకు కాంట్రాక్ట్ ఇవ్వడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి తమ సంఘానికి వీడీసీ కాంటాక్ట్ పనులు అప్పగించాలన్నారు. సమ్మక్క సారాలమ్మ మేడారం 2024 ఫిబ్రవరి జాతర ఉత్సవా కమిటీ ని మా స్థానిక ఆదివాసీ లకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు గడిగ అనిల్, ప్రధాన కార్యదర్శి ఆలం వెంకటేష్, మరియు కొక్కర పూర్ణచందర్, సిద్ధబోయిన రాణ రమేష్, ఆలం సమ్మారావు ఆలం శంకర్, ఆలం అర్జున్, అట్టం రమేష్ ఆలం నరేష్ తదితర ఆదివాసి యూత్ నాయకులకు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం | జనవరి 19, 2024 | www.navatelangana.com

సింగరేణి యాజమాన్యానికి, కార్మిక సంఘాలకు కృతజ్ఞతలు

- విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు సమ్మయ్య



నవతెలంగాణ -కోల్ బెల్ట్

సింగరేణి సంస్థలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో పనిచేసి రిటైర్డ్ కాబడిన విశ్రాంత ఉద్యోగులకు ఈనెల 19న 32 శాతం లాభాల వాటా, 21న పిఎల్ఆర్ (దీపావళి బోనస్) 85,000 చెల్లిస్తామని ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి యాజమాన్యానికి, కృషి చేసిన కార్మిక సంఘ నాయకులకు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి అధ్యక్షులు గుండేటి సమ్మయ్య సంఘ నాయకులతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా పెన్షన్ పెంపుదల కోసం, హెల్త్ కార్డు పరిధి 8 లక్షల నుండి 25 లక్షల రూపాయలకు పెంచుకోవడం కోసం, కంపెనీ హాస్పిటల్ లో విశ్రాంత కార్మికులకు మెరుగైన వైద్యం, హెల్త్ కార్డులో డబ్బులు రికవరీ ఆపే వరకు రిటైర్మెంట్ కార్మికులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సంఘం ప్రధాన కార్యదర్శి గిట్ల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు మాదుగుల సమ్మిరెడ్డి, కార్యదర్శి సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో బెల్ట్ షాపులను అరికట్టాలి : కేజీకేఎస్

నవతెలంగాణ - ములుగు

గ్రామాల్లో బెల్ట్‌షాపులను అరికట్టి కల్లు గీత కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేసి ఆదుకోవాలని కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ కోరారు. గురువారం వెంకటాపూర్ మండల కేంద్రం లోని తాళ్లపాడులో కేజీకేస్ మండల కమిటీ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. వెంకటాపూర్ సొసైటీ అధ్యక్షులు కోటగిరి సురేందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రవిగౌడ్ పాల్గొని మాట్లాడారు. తాళ్ల మండువా కాడనే బ్రాందీ షాపులు కూడా పెట్టడం వల్ల గీత కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని అన్నారు. గీత కార్మికులకు ప్రమాదం జరిగిన 30 రోజుల్లో గ్రామపంచాయతీ తీర్మానం ప్రకారం రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియా అందిస్తామని హామీ ఇచ్చారని దాని అమలు కోసం జీవో విడుదల చేయాలని కోరారు. గీత కార్మికుల కు విరుద్ధంగా ఉన్నా మెడికల్ బోర్డును రద్దు చేయలాని కోరారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి ఏజెన్సీ నాన్ ఏజెన్సీతో సంబంధం లేకుండా వృత్తి పింఛన్ ఇవ్వాలని అన్నారు. టాడి కార్పొరేషన్‌కు నిధులు పెంచాలని, ఏజెన్సీ ఏరియాలో గీత కార్మికులకు అన్ని సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. అన్ని గ్రామాల్లో కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలని అన్నారు. జిల్లా కేంద్రం లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం పెట్టాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే సర్వాయి పాపన్న స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. కేజీకేఎస్ జిల్లా నాయకులు మామిండ్ల సంపత్ గౌడ్, లక్ష్మి దేవి పేట సర్పంచ్ గట్టు కుమారస్వామిగౌడ్ మండల అధ్యక్షులు గునిగంటి శోభన్ గౌడ్, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు దొమ్మటి సదయ్య గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు గట్టు శంకర్ గౌడ్, పులి రమేష్ గౌడ్, మండల కార్యదర్శి కారుపోతుల సత్యం గౌడ్, నాయకులు పోశాల వీరామళ్ల గౌడ్,మూల రత్నాకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చర్లపల్లి సతీష్ పాల్గొన్నారు.



కేజీకేఎస్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం ఐటీడీఏ గెస్ట్ హౌస్ లో కేజీకేఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తాసిల్దార్ తోట రవీందర్ 2024 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్, పీఏసీఎస్ ఛైర్మన్ పులి సంపత్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు బత్తిని రాజు గౌడ్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తమ్మల సమ్మయ్య గౌడ్, పులి రవి గౌడ్ పాల్గొని మాట్లాడారు. కల్లు మార్కెట్ సౌకర్యం కల్పించి కల్లు దుకాణాలు ఆధునీకరణ కోసం ప్రభుత్వం నిధులు కేటాయించాలని అన్నారు. చెట్ల పెంపకానికి గ్రామాల్లో భూములు కేటాయించి గీత వృత్తిని మరింత బలోపేతం చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో, మండల కేంద్రాలలో నీరా కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. కల్లుగీత కార్మికుల హక్కుల కోసం సర్వాయి పాపన్న స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. మండల రెవెన్యూ అధికారులు డేగల సాంబయ్య, సునీల్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు బెల్లంకొండ రోశయ్య, ఎరుకలి గోవిందరాజు, సొసైటీ ముస్తాదరు గడ్డం శ్రీధర్, మొక్క రాజు గౌడ్, పి రవి గౌడ్, గందమాల కిరణ్ గౌడ్,పసినింటి సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కల్లుగీత కార్మిక సమస్యలు పరిష్కరించాలి

ఏఎస్ఐ సత్యనారాయణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

వృత్తిపరంగా కల్లు గీత కార్మికులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపాలని ఏఎస్ఐ గాజుల సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని చల్వాయి గ్రామ సొసైటీ, రాంపూర్ కల్ల మండవ వద్ద జిల్లా గీతా కార్మిక ఆధ్వర్యంలో కేజీ కేస్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఏఎస్ఐ సత్యనారాయణ హాజరై క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం కేజీ కేఎస్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. వృత్తిలో ప్రమాదాలు జరుగకుండా తక్షణమే సేఫ్టీ మోకులు అందించాలని అన్నారు. గీత కార్మికుల కు ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని కోరారు. హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు పంజాల శ్రీనివాస్, బొనగాని సారయ్య, వత్సవాయి సారయ్య, జక్కు నర్సయ్, బుర్ర వేణు, జక్కు మొగిలి, బొమ్మ గాని శ్రీనివాస్, బొమ్మ గాని షణ్ముఖ్, దొనికల మల్లికార్జున్, జక్కు భిక్షపతి, కక్కెరల శ్రీనివాస్, పూజారి సొరంగం తదితరులు పాల్గొన్నారు.

మేడారం జాతరకు పటిష్ట భద్రత : ఎస్సై ఎన్ శ్రీకాంత్‌రెడ్డి

నవతెలంగాణ -తాడ్వాయి

వచ్చేనెల ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరగనున్న మేడారం మహా జాతరకు భారీ బందోబస్తు, పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్టు తాడ్వాయి స్థానిక ఎస్సై ననిగంటి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం భద్రత ఏర్పాట్లపై మేడారంలో 33 చెక్ పోస్టులు, చిలకలగుట్ట, ఆర్టీసీ బస్టాండ్, గద్దెల ప్రాంగణం, శ్రీరామ్ సాగర్ చెరువు, జంపన్న వాగు, కొంగలమడుగు, చింతల్ క్రాస్, రెడ్డిగూడెం, కన్నెపల్లి, ఊరట్టం, మేడారంలోని ప్రధాన రహదారులు, జాతరకు వచ్చే సందర్శకుల రద్దీని క్రమబద్ధంగా నిర్వహించుటకు, రోడ్ల సౌకర్యం, చెక్ పోస్టుల ఏర్పాటు, భారీకేడ్ల ఏర్పాటు, విఐపి వీవీఐపీల యొక్క భద్రత నిర్వహణ, రోప్ పార్టీ నిర్వహణ, మీడియా ప్రతినిధుల వెసులుబాట్లు, పరిమితులు, ఇతర బందోబస్తు అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శబరీష్, ఓఎస్‌డి అశోక్ కుమార్, డిఎస్‌పి రవీందర్‌ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పస్రా సిఐ శంకర్ ఆధ్వర్యంలో మేడారం మహా జాతరకు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సందర్శకులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దొంగతనాలు, అసాంఘిక కార్యక్రమాలు ఎలాంటి జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వచ్చి ప్రశాంతంగా వనదేవతలను దర్శించుకుని తిరిగి వారి ఇండ్లకు వెళ్లే విధంగా అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు అప్పల రమేష్, జాజ సాంబయ్య, పూజారి రమేష్, కిషోర్, సుధాకర్, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది, మరియు సివిల్, సీఆర్పీ పోలీసులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





పాలెం ప్రాజెక్టు కాలువలను వినియోగంలోకి తేవాలి

- అధికారుల నిర్లక్ష్యం పట్ల నిరాహారదీక్షకు సిద్ధం
- బర్లగూడెం సర్పంచ్ నరసింహమూర్తి

నవతెలంగాణ-వెంకటాపురం

రైతులకు సాగునీరు అందేంచే లక్ష్యంతో కోట్ల నిధులతో నిర్మించిన పాలెం ప్రాజెక్టు అధికారుల నిర్లక్ష్యంతో రైతులకు సాగునీరు అందక పొలాలు బీడ్లుగా మారుతున్నాయని, పాలెం ప్రాజెక్టు కాలువలను వినియోగంలోకి తేవాలని బర్లగూడెం సర్పంచ్ నరసింహమూర్తి కోరారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సుమారు పదివేల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యం తో ఈ ప్రాజెక్ట్ నిర్మించినట్టు తెలిపారు. ప్రాజెక్ట్ నిర్మాణం జరిగి దశాబ్ద కాలం దాటి పోతున్న సకాలంలో సాగు నీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బర్లగూడెం గ్రామపంచాయతీ





రైతులు వ్యవసాయానికి దూరం అవుతున్నారని, వారి సంఖ్య రోజురోజుకు పెరిగి పోతోందని అన్నారు. ప్రాజెక్ట్ కున్న ఒకే ఒక్క ప్రధాన కాలువ ఈ పదేళ్లల్లో అనేక చోట్ల కోతకు గురై గండ్లు పడ్డాయన్నారు. ప్రాజెక్ట్ సమగ్ర నిర్వహణ బాధ్యత సంబంధిత అధికారులకు పట్టడం లేదన్నారు. ఏటా వానాకాలం సమయంలో చిన్న గంగారం వద్ద గండి పడుతోందని, ఆ గండిని అధికారులు పూడ్చక పోతే రైతులే సొంత డబ్బులు పెట్టుకొని గండి పూడ్చు కుంటున్నటు తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలం లో కాలువ మరమ్మత్తులు మర్చి పోయిందన్నారు. కనీసం ప్రస్తుత ప్రభుత్వం అయినా దృష్టి సారించి సమస్య పరిష్కరించాలన్నారు. కాలువ పూడిక తీపించాలని రైతులు ప్రాజెక్ట్ ఏఈకి మొరపెట్టుకున్నా స్పందన లేదని అన్నారు. నెల రోజులుగా అన్నదాతలు అధికారుల చుట్టూ తిరు గుతున్నా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి పాలెం వాగు నీళ్ల సాగుదారులకు అందేలా కాలువలను వినియోగం లోకి తేవాలని కోరారు. విధులను విస్మరించే ఇంజినీరింగ్ అధికారుల పై కఠిన చర్యలు కోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రిలే నిరాహార దీక్షలు చేపడతానని హెచ్చరించారు.

సాయిబాబా దేవాలయ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సాయిబాబా దేవాలయ డైరీ ని గురువారం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాయిబాబా ఆలయ ట్రస్ట్, అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో తయారు చేసిన డైరీ ఆవిష్కరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అప్పం కిషన్, దేవన్, సాంబమూర్తి, మహేష్, ఆలయ కమిటీ సభ్యులు శిరుప రాజయ్య, నరేందర్ రెడ్డి, శంకర్ మూర్తి, ఈగ రవి కిరణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జీఎస్ఆర్‌ను కలిసిన 'ఉపేందర్‌రావు'

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మార్నేని ఉపేందర్‌రావ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఉమ్మడి కొండాపురం గ్రామ సమస్యలకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే కొండాపురం గ్రామ అభివృద్ధిపై దష్టి పెడతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

వాహన ప్రమాదంలో రెండు కాళ్ల కోల్పోయి చిరు వ్యాపారం చేసుకుంటున్న కుమారుని స్నేహితునికి ఒక తండ్రి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. గురువారం మండల కేంద్రంలోని తారకరామా కాలనీలో నాగరాజు గతంలో ప్రమాదంలో రెండు కాళ్ల కోల్పోయి వికలాంగుడుగా మారాడు. కుటుంబ పోషణకు చిరు వ్యాపారం నిర్వహిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన ఆర్ మల్లేష్ కుమారుడు నాగరాజు క్లాస్మేట్ అయిన రవికుమార్ కూడా గతంలో విషపు పురుగు కాటేసిన ప్రమాదంలో మృతి చెందాడు. తన కుమారుని క్లాస్మేట్ అయిన నాగరాజును అతని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని సంకల్పంతో మల్లేష్ సుభద్ర దంపతులు నాగరాజు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. కాగా మల్లేష్ ఆర్థిక సహాయాన్ని గ్రామంలోని మండలంలోని అతని బంధుమిత్రులు అభినందించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు.

ఐఖ్యంగా కార్పొరేషన్ సాదించుకుందాం

నవతెలంగాణ-

మున్నూరు కాపులంతా కలిసి ఐక్యతతో కార్పొరేషన్ సాదించుకుందామని ఆ సంఘం భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జి దనపనేని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం ఆసంఘం 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు జక్కుల శ్యామ్ పటేల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం బలోపేతం కావాలని, మున్నూరు కాపులు ఐక్యంగా ఉండాలని పిలుపిచ్చారు. మండల అధ్యక్షులు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం కార్పొరేషన్ సాధించాలని, మున్నూరు కాపులు సంఘటితం ఐ హక్కులు సాదించుకోవలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు దాసరి నారాయణ రావు, షేరు రాంబాబు,జాపతి శ్యామ్ సుందర్, కుసం సాంభం, సుంకర నానాజీ, రంగయ్య నాయుడు, జక్కుల సమ్మయ, బెజ్జని పూర్ణ, కుసమ్ మహేష్ యడ్ల క్రాంతి మరియు మున్నూరు కాపు సభ్యులు పాల్గొన్నారు.

ఆర్‌డిటీ స్వేచ్చందా సేవా సంస్థ సమావేశం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని మైలారం గ్రామంలోని చెంచు కాలనీ మహిళలతో గురువారం ఆర్డిటి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సిఓ స్వరూప హాజరై మాట్లాడారు. చెంచు కాలనీ మహిళల ఆర్థికస్వావలంభన కోసం ప్రణాళిక తయారు చేసుకోవాలని, కాలనీ మహిళలు మహిళా సంఘాల ఏర్పాటు చేసుకోవాలని, అలాగే అభివృద్ధిపై చర్చించినట్లు తెలిపారు.

శ్రీపాద ట్రస్టు చైర్మన్-దుద్దిల్ల శ్రీనుబాబు పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్

భూపాలపల్లిలో యోధ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి బొడిగే శ్రీకాంత్ ప్రమాదవశాత్తూ బైక్ పై నుండి కింద పడిపోయి గాయాలపాలయ్యాడు. అలాగే యామన్ పల్లికి చెందిన రత్నం మల్లయ్యను గురువారం శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఎస్సైకి బహుజన విద్యార్థి సంఘం శుభాకాంక్షలు

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండల నూతనంగా ఎస్సైగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రవి కుమార్‌ను గురువారం తన ఛాంబర్ లో బహుజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీయస్‌ఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ముఖ్యంగా పేద ప్రజలకు సహాయం చేయడంలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫిట్ ఇండియా ఫౌండేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు నమిండ్ల రమేష్ బియస్‌పి భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు కొయ్యెడా దామోదర, బియస్‌ఫ్ నాయకులు రాకేష్ యాదవ్ ,బొట్ల దిలీప్, బొచ్చు గణేష్, పసుల భరత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుజాతి చిరస్మరణీయ మహానీయుడు ఎన్టీఆర్

- టీడీపీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మొక్కిరాల జనార్ధన్‌రావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలుగుజాతి చిరస్మనీయ మహానీయుడు ఎన్టీఆర్ అని టీడీపీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మొక్కిరాల జనార్ధన్‌రావు అన్నారు. గురువారం టీడీపీ వ్యవస్థాపకులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మొక్కిరాల జనార్దన్ రావు మాట్లాడుతూ తెలంగాణ సమాజానికి సైతం సామాజిక స్వాతంత్ర్యాన్ని ఇచ్చింది రాజకీయంగా అధికారంలో వాటా కల్పించి రాజకీయ అధికారాన్ని పేదోడి గుడిసెల వరకు తీసుకొచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. అవినీతి లేని పాలనను అందించి తన సంక్షేమ కార్యక్రమాలతో పేదోడి ఇంటికి పండగలు తీసుకొచ్చిన మహనీయుడు అన్నారు. నిజమైన స్వాతంత్ర్య ఫలాలను, రాజ్యాంగ ఫలాలను తెలుగునాట అందించిన మహనీయుడు అని తెలిపారు. నాడు నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు ఇంకా పేర్లు మార్చుకుంటూ కొనసాగుతున్నాయి అంటేనే ఎన్టీఆర్ నిర్ణయాలు ఎంత గొప్పవో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి తెలుగుబిడ్డ తెలుగుదేశం పార్టీ కీ అండగా నిలుస్తూ ఎన్టీఆర్ ఆశయాలను సాధించుకోవడానికి కృషి చేయాలని అన్నారు. వరంగల్ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి మాచర్ల నగేష్ పాల్గొన్నారు.



ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

గణపురం : మండల కేంద్రంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. టీడీపీ జిల్లా నాయకులు ఆర్‌పి గణేష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెండితెరపై ఎన్నో పాత్రలు చేసి రాజకీయాల్లో తనదైన ముద్రవేసి ముఖ్యమంత్రిగా అనితర సాధ్యుడు అనిపించుకున్న వ్యక్తి నందమూరి తారకరామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ ముత్యాల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాగేశ్వరరావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోశాల మహేష్‌గౌడ్ సీనియర్ నాయకులు రామారావు, నేరెళ్ల రాజు, సమీర్ తదితరులు పాల్గొన్నారు.



దద్దరిల్లుతున్న దండకారణ్యం

- పోలీస్ క్యాంప్‌లపై మావోయిస్టుల మెరుపుదాడు

నవతెలంగాణ-మహాదేవపూర్

దొండకారణ్యం దద్దరిల్లుతుంది ఛత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంతంలో పోలిస్ క్యాంపులపై మావోయిస్టులు మెరుపు దాడులు నిర్వహిస్తున్నారు. బుధవారం సాయంకాలం నుండి గురువారం వరకు కాల్పులు కొనసాగాయి. అబుజ్ మడ్ అటవీ ప్రాంతంలో పోలీస్ బలగాలను మోహరింపజేసి మావోయిస్టు పోలీస్ బేస్ క్యాంపు లపై భారీ ఎత్తున దాడులకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో గత రాత్రి నుండి సుమారు 3000 మంది మావోయిస్టులు, మూడు సీఆర్పిఎఫ్ క్యాంపు లపై దాడులు నిర్వహించారు. మావోయిస్టుల దాడులను పోలీసులు తిప్పి కొడుతున్నారు.



దాతల సహకారంతోనే సేవలు : కోడెల నరేష్

నవతెలంగాణ-మంగపేట

సహృదయంతో పలువురు దాతలు సహకరించడం ద్వారానే తాము జ్వాలా యూత్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు సేవలు అందించగలుగుతున్నామని జ్వాలా యూత్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన కుంచం శ్రీను పద్మల కుటుంబానికి గురువారం రూ.6వేల ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ శ్రీను పద్మలకు నలుగురు పిల్లలని వీరిలో రెండు సంవత్సరాల చిన్న బాబుకి కడుపులో నొప్పిరావడంతో భద్రాచలం తీసుకువెళ్లగా బాబు పేగు మడతపడి ఉండటంతో అక్కడి వైద్యులు ఆపరేషన్ చేశారని అన్నారు. ఆపరేషన్‌లో వేసిన కుట్లు తీయించడానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న విషయం జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి రావడంతో దాతల సహకారంతో జ్వాలా ట్రస్ట్ తరుపున సాయం చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జ్వాలాచారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్, వైస్ చైర్మన్స్ పుల్లం శెట్టి అజయ్, కస్పా ముకుందం. కార్యదర్శులు బండపల్లి రవిగౌడ్, ఆత్మకురి సతీష్, ప్రచార కార్యదర్శి గగ్గురి మహేష్, మీడియా ఇన్‌చార్జి గుగ్గిల్ల సురేష్, గౌరవసలహాదారులు కొలగట్ల నరేష్ రెడ్డి గారు,చాదా మల్లయ్య గారు, బాబా గారు, తదితర సభ్యులు పాల్గొన్నారు.



కాంగ్రెస ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో లేతకారి మల్లయ్య స్మారక షెటిల్ టోర్నమెంట్‌ను వారి కుమారుడు లేతకారి రాజబాబు అధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. గురువారం ఈ టోర్నమెంట్‌లో గ్రామ స్థాయిలో 20 టీంలు పాల్గొన్నాయి. ఇందులో నగునూరి రాజు అభి మొదటి బహుమతి రెండవ మహుమతి మేకల నరేష్‌కు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కామిడీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి జానీ, సీనియర్ నాయకులు గందశిరి సత్యం, హైదర్, గ్రామ ప్రచార కమిటీ అధ్యక్షులు శేకిల్ బహుమతులు అందజేశారు. టోర్నీకి సహకరించి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ లేదకారి రాజబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, యువత గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శుక్రవారం | జనవరి 19, 2024 | www.navatelangana.com

ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-నల్లబెల్లి



తెలంగాణ రాష్ట్ర విద్యా రంగంలో నెలకొన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పండితుల, పి ఈ టి ల అప్‌గ్రేడ్ లను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్ బిల్లులను, డిఏ బకాయిలను వెంటనే మంజూరు చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను త్వరగా భర్తీ చేయాలని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి సయ్యద్ అబ్దుల్ రవూఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాంపల్లి రాజయ్య ప్రాథమిక పాఠశాల మేడపల్లి, ప్రధాన కార్యదర్శిగా ఎడవెల్లి రాజిరెడ్డి లంబాడి తండా పాఠశాల, ఉపాధ్యక్షుడిగా నల్లెల యాదగిరి, మహిళ ఉపాధ్యక్షురాలుగా కానుగుల భారతి, కోశాధికారిగా ఎండి రాయబోస్, కార్యదర్శులుగా మాడూరి అశోక్, షాకీర్ ఆలీలను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం నిర్వహించారు. నూతన ఎన్నికకు సహకరించిన సభ్యులకు జిల్లా కమిటీ సభ్యులకు నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపారు.

సేవే ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ ప్రధాన కర్తవ్యం

నవతెలంగాణ-దామెర



గురువారము రెడ్ క్రాస్ సొసైటీ ప్రైమెరీ హెల్త్ సెంటర్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. దామెర మండలంలోనిలాదెళ్ల గ్రామంలో ఎన్ఆర్ఐవిఏ. యూఎస్ఏ వారిసౌజన్యంతో క్యాంపును నిర్వహించారు. ఈ ఉచిత క్యాన్సర్ శిబిరంలో రొమ్ము క్యాన్సర్, గర్భసంచి క్యాన్సర్, నోటి క్యాన్సర్, వైద్య పరీక్షలు బీపీ, షుగర్, మూత్ర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఉన్నత పాఠశాలలో బెంచీలను, లైబ్రరీ పుస్తకాలను డెంటల్ కిట్లని, ల్యాప్‌టాప్‌ల ను అందించారు. ఈ సందర్భంగా పందిరి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ సేవలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామాల్లో ప్రజలు ఆరోగ్య సమస్యలపై బాధపడుతున్నారని వారికోసం వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ప్రతి నెలలో రెండుసార్లు ఉచిత వైద్య సేవలు అందిస్తూ ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఎన్నారై వాసవి అసోసియేషన్ వారి సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రజిని, సర్పంచ్ కుక్క శ్రావన్య అనిల్, ఉప సర్పంచ్ కీర్తి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ రమేష్, శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ కుక్ పోస్టుకు ముగిసిన ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని కేజీబీవీలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఒక అసిస్టెంట్ కుక్‌పోస్టు కోసం త్రీ మెన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఇంటర్వ్యూలు చేయడం జరిగిందని స్పెషల్ ఆఫీసర్ నజియసల్మా తెలిపారు. ఈ పోస్టుకు 17 దరఖాస్తులు రాగా 12 మంది హాజరయ్యారని వారికి త్రిమెన్ కమిటీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి వారి అర్హతలు గల ఒరిజినల్ సర్టిఫికెట్స్, వంట చేసిన ఆహార పదార్థాలు, డెమో మొదలగునవి పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.వెంకటస్వామి తహసిల్దార్, సిహెచ్. సంతోష్ కుమార్ ఎంపీడీవో, సిహెచ్. సత్యనారాయణ ఎంఈఓ, స్పెషల్ ఆఫీసర్ నజియా సల్మా , ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను చెల్లించాలి

నవతెలంగాణ-తొర్రూరు



ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను సకాలంలో చెల్లించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ తొర్రూరు మండల శాఖ కోపరేటివ్ సొసైటీ 21వ వార్షిక సమావేశం జే. ఉప్పలయ్య అధ్యక్షతన గురువారం స్థానిక టిపిటిఎఫ్ భవన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లును సకాలంలో చెల్లించాలని, మోడల్ స్కూల్, కేజీబీవీ శాలరీస్ ప్రతినెల చెల్లించాలని డిమాండ్ చేశారు. మండల, జిల్లా స్థాయిలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా మరియు పదోన్నతులు పొందిన తండ ప్రభాకర్, హేమాద్రి ,బ్రహ్మానందరెడ్డి, అనంతరెడ్డి , స్వామి, ప్రతాపరెడ్డి, రాజ సుకన్య, డిసోజా, పరిపూర్ణాచారి, వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి ఉపాధ్యాయులకు సంఘ పక్షాన ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు పి వినోద్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు సుంచుశ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి,మండల అధ్యక్షులు కొలుపుల శ్రీనివాస్, ఏర్పుల సైదులు, దయాకర్, అశోక్‌కుమార్, శ్రీనివాస్, రమేష్, సబిహాభాను, వీరన్న, ఉపేందర్ రెడ్డి, కుమార స్వామి, ఎల్లాగౌడ్, వీరస్వామి పాల్గొన్నారు.

విశాల సహకార బ్యాంక్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ఎల్కతుర్తి విశాల సహకార బ్యాంక్ క్యాలెండర్ను చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తాను ఎంపికైన కాలంలో 2070 మంది రైతులకు రుణాల అందించినట్టు పేర్కొన్నారు. అదే కాకుండా స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలను అందించమన్నారు. ఈ కార్యక్రమంలో, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, సభ్యులు లోకి సూరయ్య, శ్రీనివాస్, రాజిరెడ్డి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘం ఎగుమతులు పెంచాలి

నవతెలంగాణ-నెక్కొండ



రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రైతులు నాణ్యమైన పసుపు పంటల దిగుబడులను పెంచుకుని తద్వారా మార్కెటిం గ్‌లో ఎగుమ తులను పెంపొం దించుకుంటూ లాభాలను అందిపుచ్చు కోవాలని నాబార్డు సీజీఎం చింతల సుశీల అన్నారు. నెక్కొండ మండలం వెంకటాపురం గ్రామంలో ఎఫ్‌పీసీసీ చైర్మన్ జలగం విజయక్రిష్ణారావు అధ్యక్షతన నాబార్డు సహాకారంతో సహాయ సోషల్‌సర్వీస్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి సీజీఎం హజరై మాట్లాడారు. రైతులను ప్రత్యేకంగా ప్రోత్సహించి నాణ్యమైన పసుపు దిగుబడుల కోసం నాబార్డు సహాకారం అందించి పంటల దిగుబడులను పెంపోందిస్తోందన్నారు. అంతకుముందు స్పైసెస్ బోర్డు అందించిన రెండు బాయిలర్స్, పాలిషర్స్‌ను సీజీఎం ప్రారంభించారు. కార్యక్రమం లో సర్పంచ్ జి.కుమార్, డిజీఎం శ్రీనివాస్, డిడిఎం చంద్రశేఖర్, స్పైసెస్ బోర్డు అసిస్టెంట్ డైరెక్టర్ విజిష్ణ, ఎజీఎం రవి, ఇఫ్‌కో మేనేజర్ విశాల్‌షిండే, ఎఫ్‌పీసీసీ చైర్మన్ జలగం విజయక్రిష్ణారావు, సహాయ కార్యదర్శి విజయ్‌కుమార్, డైరెక్టర్లు యాసం కుమారస్వామి, భూపాల్, వీరన్న, శోభ, యాకయ్య, బాలరాజు, క్రిష్ణవేణి పాల్గొన్నారు.

గుండెపోటుతో ప్రైవేట్ బస్సు డ్రైవర్ మృతి

నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రైవేట్ బస్సు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న కనుగుల వేణు (45) మృతిచెందారు. మండలంలోని లింగగిరి గ్రామంలోని తన స్వగృహంలో గురువారం ఉదయం ఒక్కసారిగా చాతిలో నొప్పి రావడంతో కుప్పకూలిపోగా గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే 108లో హాస్పిటల్ కి తరలించే క్రమంలో వేణు మతి చెందారని కుటుంబ సభ్యులు రోధిస్తూ తెలిపారు. అందరితో కలుపు గోలుగా ఉండే వేణు మతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉంటూ కుటుంబ భారాన్ని మోస్తున్న వేణు మతితో కుటుంబం దిక్కులేనిది అయిందని ప్రభుత్వం మతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

తెలుగువారి ఆత్మగౌరవం చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్

నవతెలంగాణ-పెద్దవంగర

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు వారి ఆరాధ్య దైవం అని టీడీపీ మండల అధ్యక్షుడు బైన బిక్షపతి అన్నారు. గురువారం ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..నందమూరి తారక రామారావు సేవలు చిరకాలం ఆంధ్రుల గుండెల్లో పదిలంగా ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి, తెలుగు ప్రజలకు అవినీతి లేని పాలన అందించిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు శనిగరం ఏకాంబ్రం, సీనియర్ నాయకులు పాశం యాకయ్య, సోమ వీరన్న, మహిపాల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ : నటసామ్రాట్ తెలుగు ప్రజల ముద్దుబిడ్డ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు శ్రీ నందమూరి తారక రామారావు 28 వర్ధంతి వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక రామ విలాస్ సందులో ఎన్టీఆర్ వీర అభిమాని తాండూరు రమేష్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా ఎన్టీఆర్ వర్ధంతులు జయంతులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ఎన్టీ రామారావు చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి, ప్రజలకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు గండి సత్యనారాయణ, తాజుద్దీన్, నా రెడ్డి దామోదర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు మామిడాల వెంకన్న, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ఇరుగు రవి, పొన్నం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : సంక్షేమ కార్యక్రమాలకు అంకురార్పణ చేసి ప్రజల గుండెల్లో జన నాయకుడిగా చిరస్థాయిగా నిలిచిపోయిన వారిలో ఆధ్యుడు ఎన్టీఆర్ అని టిడిపి పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి యం.డి రహీమ్ అన్నారు. గురువారం పశ్చిమ నియోజకవర్గంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాగితాల జయశంకర్, బర్ల యాకుబ్, పిట్టల శ్రీనివాస్, బైరపాక ప్రభాకర్, గొల్లపల్లి ఈశ్వరచారి, పోతరాజు అనిల్ కుమార్, కొంగర ప్రభాకర్, అనిశెట్టి సతీశ్, కిన్నెర సుధాకర్, శేషాద్రి, మహేందర్, తోట రమేష్, నరేష్, చంద్రమోహన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్గీయ నందమూరి తారాక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా బాలసముద్రం ఎన్‌టిఆర్ ప్రాంగణంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి అఖిల భారత ఎన్‌టిఆర్ అభిమాన సంఘం గౌరవ అధ్యక్షులు ఈగ మల్లేశం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాసం లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి, ఆరె సుదర్శన్ రెడ్డి, భూషబోయిన సంపత్ యాదవ్, కరిమిల్ల సంపత్ రావు, పోనుగోటి రామారావు, అన్నమనేని దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

బన్ను పాఠశాలలో ఎన్‌టీఆర్ వర్ధంతి

సుబేదారి : బన్ను పాఠశాలలోఎన్‌టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా పండ్లు పంపిణీచేశారు. టీడీపీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ 28వ వర్ధంతి ని 49 డివిజన్ లో బన్ను మానసిక వికలాంగుల పునరావాస కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. కలమాల మహేందర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి పార్టీ వరంగల్ పార్లమెంట్ అధ్యక్షుడు అర్షనపల్లి విద్యాసాగర్ రావు హాజరై ఎన్ టి ఆర్ చిత్ర పటానికి పూల మాల అలంకరించి బన్ను మెంటల్లి ఛాలెంజ్డ్ స్కూల్ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కే. మహేందర్, అజయ్ బాబు, రూపేష్,రాము, పోశయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆవిర్భావంతో బలహీనవర్గాలకు అవకాశం

కాశిబుగ్గ : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే బడుగు బలహీనవర్గాలకు రాజకీయ అవకాశాలు వచ్చాయని టిడిపి గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ అధ్యక్షుడు పాషికంటి రమేష్ అన్నారు. గురువారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎన్టీఆర్‌నగర్‌లో ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలను టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డివిజన్ అధ్యక్షుడు పాషికంటి రమేష్ మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్ లో 2001లో స్థాపించిన ఎన్టీఆర్ విగ్రహం వరంగల్ ఉమ్మడి జిల్లాలోని అత్యంత ప్రాధాన్యత గలదని నాటి నుండి నేటి వరకు ఎన్టీఆర్ జయంతి, వర్ధంతి ఉత్సవాలను ఘనంగా జరుపుతున్నట్లు తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పండ్లు, బిస్కెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ముంద్రాతి శరత్ బాబు, లాసాని నర్సింగరావు, వడ్నాల నరేందర్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.